సీమ వార్త
తెలుగు దినపత్రిక
అనంతపురం జిల్లా/ సత్యసాయి (పుట్టపర్తి) జిల్లా
పేజీలు : 4
సోమవారం 11 మే 2026


# కడప కమల నేత పై... ఖాకీ ల ఖండ కావరం ఏంటి..!!

**.....కడప జిల్లా బీజేపీ అధ్యక్షుడిపై దాడి చేయటం బాధాకరం.**

**.... పోలీసుల వైఖరిని ఖండించిన... సత్యసాయి జిల్లా బిజెపి అధ్యక్షులు జిఎం శేఖర్.**

గోరంట్ల మే 10 సీమ వార్త.





కడప లో హనుమాన్ జయంతి సందర్భంగా ర్యాలీ నిర్వహించాలని ఈ సందర్భంగా పట్టణం లో పలు ప్రాంతాలలో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీ లను ధ్వంసం చేసి ఎందుకు తొలగించినారని ప్రశ్నించి న హిందూ సంఘాల పై అదేవిధంగా కడప జిల్లా బీజేపీ అధ్యక్షుడిపై దాడి చేయటం, అరాచక శక్తుల జోలికి పోకుండా ప్రజాస్వామ్య యుతంగా నిరసన తెలుపుతున్న వారిపై పోలీసులు ఈ విధంగా దాడులకు దిగుతారా అని ఈ విషయాన్ని ప్రశ్నించిన కడప జిల్లా బీజేపీ అధ్యక్షులు సుబ్బారెడ్డి పై పోలీసుల చేయి చేసుకోవటాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామ న్నారు,పండుగలను జరుపుకునే స్వేచ్ఛ కూడా లేదా అని ప్రశ్నిస్తున్నా మన్నారు, దీనిపై సమగ్ర విచారణ జరిపి బీజేపీ జిల్లా అధ్యక్షుడిపై చేయి చేసుకున్న పోలీసులను వెంటనే సస్పెండ్ చేయాలని వారిపై శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు జిఎం శేఖర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# అక్షరంతో అద్భుతం... పుట్టపర్తిలో ప్రతిభకు పట్టాభిషేకం

**మాల మహానాడు ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ప్రతిభా పురస్కారాలు**

**రెక్కల కష్టానికి అక్షర మకుటం...మాల విద్యార్థులకు అరుదైన గౌరవం**

**జిల్లాలో పురివిప్పిన మాల జాతి ఆణిముత్యాలు... ఆర్డీవో చేతుల మీదుగా అవార్డుల ప్రదానం**



పుట్టపర్తి, మే10 (సీమవార్త బ్యూరో) :-



చదువుతోనే దేనినైనా సాధించవచ్చని, తల్లిదండ్రుల కష్టాన్ని దృష్టిలో ఉంచుకొని విద్యార్థులు కష్టపడి చదవాలని పుట్టపర్తి ఆర్డీవో సువర్ణ పిలుపునిచ్చారు.ఆదివారం పుట్టపర్తి పట్టణంలోని బీసీ హాస్టల్ నందు ఆంధ్రప్రదేశ్ మాల మహానాడు ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ప్రతిభా పురస్కారాల ప్రదానోత్సవం ఘనంగా నిర్వహించారు. 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించి శ్రీ సత్యసాయి జిల్లాలో పదవ తరగతి పరీక్షల్లో 500కి పైగా మార్కులు సాధించి ఉత్తమ ప్రతిభ కనబరిచిన మాల సామాజిక వర్గానికి చెందిన విద్యార్థులను ఈ కార్యక్రమంలో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా పుట్టపర్తి ఆర్డీవో సువర్ణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాల సంక్షేమ ఐక్యవేదిక అధ్యక్షులు కోట్ల గంగాధర్, మాల మహానాడు రాష్ట్ర ఉపాధ్యక్షులు జూటూరు మహేంద్ర, జిల్లా అధ్యక్షుడు పీ.ఎం. శంకర్ తదితర ప్రముఖులు హాజరయ్యారు. అతిథుల చేతుల మీదుగా విద్యార్థులకు పురస్కారాలు, మెమెంటోలు, ప్రశంసా పత్రాలు అందజేసి పూలమాలలు, దుశ్శాలువాలతో వారిని ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఆర్డీవో సువర్ణ మాట్లాడుతూ, "మీ వెనుక మీ అమ్మానాన్నల త్యాగం ఉంది. మీ ముందు అంబేద్కర్ కలలు కన్న సమాజం ఉంది. ఈ రెండింటినీ గుర్తుంచుకొని చదవండి" అని విద్యార్థులకు పిలుపునిచ్చారు. చదువుతోనే దేనినైనా సాధించవచ్చని, చిన్నతనం నుంచే లక్ష్యం నిర్దేశించుకోవాలని సూచించారు.అనంతరం వక్తలు మాట్లాడుతూ, డాక్టర్ అంబేద్కర్ కలలు కన్న సమాజ నిర్మాణానికి విద్యనే ఏకైక మార్గమని, చిన్నతనం నుంచి లక్ష్యంతో చదివితేనే ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని తెలిపారు. పేదరికాన్ని జయించాలంటే విద్య తప్ప మరో ఆయుధం లేదని, ప్రతిభ కనబరిచిన విద్యార్థులు ఇతరులకు ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు నాయకులు ఎం.ఎన్. మూర్తి, రామాంజనేయులు, చెరుకూరి గంగులయ్య, కురుగుంట గోవిందు, సుగమంచి శ్రీనివాసులు, గుమ్మగట్ట ఈశ్వరయ్య, మనోహర్ మాల, కోట్ల మల్లికార్జున, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# సాక్ష్యం లేని సాక్షి కథనం.. అంతా తప్పుడు ప్రచారమే.

**------ మంత్రి సవితమ్మ పైన, టీడీపీ నాయకులపైన అవాస్తవ ఆరోపణలు**

**-----సాక్షి కథనాన్ని ఖండించిన గోరంట్ల టీడీపీ నాయకులు**

**-----అభివృద్ధిని ఓర్వలేక అసత్య వార్తలు ప్రచురిస్తున్నారని మీడియా సమావేశం లో ఖండించిన టీడీపీ నాయకులు**



గోరంట్ల మే 10 సీమ వార్త.

రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖల మంత్రి సవితమ్మపై సాక్షి పత్రికలో ప్రచురించిన "100 కోట్ల భూమిపై మంత్రి సవిత అనుచరుల కన్ను" అనే వార్త పూర్తిగా అవాస్తవమని గోరంట్ల మండల తెలుగుదేశం పార్టీ నాయకులు తీవ్రంగా ఖండించారు. ఆదివారం గోరంట్ల పట్టణం లోని టీడీపీ కార్యాలయం లో నిర్వహించిన మీడియా సమావేశంలో టీడీపీ నాయకులు మాట్లాడుతూ, 2012--2013 సంవత్సరాల్లోనే హార్మందర్ సింగ్, ఇంద్రజిత్ సింగ్ అనే ఇద్దరు వ్యక్తులు హైకోర్టు ఎన్ ఓ సి ఉత్తర్వుల మేరకు భూమిని రిజిస్ట్రేషన్ చేసుకున్నారని తెలిపారు. అయితే ఇప్పటివరకు వారు పాస్‌బుక్స్ తీసుకోక పోవడంతో రెవెన్యూ రికార్డుల్లో చేర్చుకునేందుకు ప్రయత్నం చేసినట్లు వివరించారు. ఈ వ్యవహారానికి మంత్రి సవితమ్మ కీ, ఆమె అనుచరులకీ లేదా తెలుగుదేశం పార్టీకి ఎటువంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. మంత్రి సవితమ్మ చేస్తున్న అభివృద్ధిని ఓర్వలేక కొందరు ఉద్దేశపూర్వకంగా తప్పుడు కథనాలు ప్రచురిస్తున్నారని విమర్శించారు. ఇటువంటి అసత్య వార్తలు ప్రచురించిన సాక్షి పత్రికపై చట్టపరంగా కోర్టును ఆశ్రయిస్తామని హెచ్చరించారు.ఈ సమావేశంలో గోరంట్ల మండల టీడీపీ కన్వీనర్ గుత్తా బాలకృష్ణ చౌదరి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హస్త కళల డైరెక్టర్ సోమశేఖర్, జిల్లా కార్యదర్శి నరేష్ కుమార్, సింగిల్ విండో అధ్యక్షులు బెల్లాల చెరువు చంద్ర, డైరెక్టర్ నబీ రసూల్, 5 మ్యాన్ కమిటీ సభ్యులు గంగాధర్, గోరంట్ల మేజర్ పంచాయితీ 6 మ్యాన్ కమిటీ సభ్యులు గిరిధర్ గౌడ్, నాగేనాయక్, వేణు రాయల్, కురుమాల జయరాం, షేక్ అజ్మతుల్లా, నిమ్మల శ్రీధర్,రామచంద్ర రెడ్డి ,నరసింహప్ప తదితరులు పాల్గొన్నారు.

# ఈ 3 ప్రశ్నలకు జవాబు ఇస్తే ... ప్రభాకర్ రెడ్డి బర్త్ డే కానుకలు మీకే..!!

**....మీ సమాధానాలే నా పుట్టినరోజు వేడుకకు నిజమైన బహుమతి"**

**....ప్రజల నుంచి 3 ప్రశ్నలకు సమాధానాలు కోరిన జెసి**

**...ఉత్తమ సమాధానాలకు బహుమతులు ప్రకటన**

తాడిపత్రి మే 09 సీమ వార్త:



తాడిపత్రి మాజీ మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్ రెడ్డి తన పుట్టినరోజును వినూత్నంగా నిర్వహించేందుకు సిద్ధమయ్యారు. ఈ నెల 25న జరిగే వేడుకకు ముందు ప్రజల ఆలోచనలను తెలుసుకునేందుకు ఆయన 3 ప్రశ్నలు సంధించారు.

"మీ సమాధానాలే నా పుట్టినరోజు వేడుకకు నిజమైన బహుమతి" అని పేర్కొన్న జెసి, ప్రజలు క్లుప్తంగా సమాధానాలు పంపాలని కోరారు.

**జెసి అడిగిన 3 ప్రశ్నలు:**

1. నా పుట్టినరోజు థీమ్ ఎలా ఉండాలి?
2. సమాజంలో మహిళ పాత్ర, కుటుంబ క్షేమంపై మీ అభిప్రాయం ఏమిటి?
3. 2026లో విద్యార్థులు ఎలా ఉండాలి?

ఈ ప్రశ్నలకు వచ్చే సమాధానాల్లో ఉత్తమైన వాటికి బహుమతులు, కన్సోలేషన్ ప్రైజులు ఇస్తామని జెసి ప్రకటించారు. ఈ నెల 17వ తేదీ వరకు సమాధానాల స్వీకరణ ఉంటుందని తెలిపారు.

ప్రతి చీటీపై పేరు, అడ్రస్, ఫోన్ నంబర్ రాయడం తప్పనిసరి అని సూచించిన ఆయన, ప్రజలు పెద్దఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు.పుట్టినరోజును కేవలం వేడుకగా కాకుండా ప్రజలతో మమేకమయ్యే వేదికగా మార్చడం ఈ కార్యక్రమం ఉద్దేశమని జెసి తెలిపారు.

# బాలినేని తో...గోరంట్ల జనసేన సైన్యం.

**మాజీ మంత్రి బాలినేని శ్రీనివాస్ రెడ్డి ని సన్మానించిన జనసేన నాయకులు.**

గోరంట్ల మే 10 సీమ వార్త.



జనసేన పార్టీ స్థానిక ఎన్నికలు నియోజకవర్గల పునర్విభజన అధ్యాయన సమావేశం ఉమ్మడి అనంతపురం జిల్లాలో జరిగింది ఈ కార్యక్రమం కి ముఖ్య అతిధులు గా మాజీ మంత్రి బాలినేని శ్రీనివాస్ రెడ్డి అనంతపురం ఉమ్మడి అనంతపురం జిల్లా అధ్యక్షులు. అహుడా చైర్మన్.టి సి వరుణ్. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో లో జరిగింది ఈ సందర్భంగా గోరంట్ల జనసేన నాయకులు రాష్ట్ర మాజీ మంత్రి బాలినేని శ్రీనివాస్ రెడ్డి గారిని మర్యాదపూర్వకంగా కలసి బొకే అందజేయడం జరిగింది ఈ కార్యక్రమం లో జిల్లా కార్యదర్శి సురేష్. జిల్లా సంయుక్త కార్యదర్శి వెంకటేష్. జిల్లా ప్రోగ్రామింగ్ కమిటీ సభ్యుడు వెంకటేష్. మండల అధ్యక్షులు సంతోష్. నియోజకవర్గం నాయకుడు అనిల్ కుమార్. మండల పల్లి రామాంజి. శివ తదితరులు పాల్గొన్నారు.

సీమ వార్త తెలుగు దినపత్రిక

# ప్రభుత్వ భూమి ఆక్రమించిన వ్యక్తుల పేర్లు తొలగింపుకు నోటీసులు తాహసిల్దార్ దేవేందర్ నాయక్...

- ఆక్రమించిన ప్రభుత్వ భూమి నరసింహస్వామి పేరున నమోదు చేస్తాం....

నంబులపూలకుంట: మే 10 (సీమ వార్త):

నంబులపూలకుంట మండలంలోని గౌకనపల్లి రెవెన్యూ గ్రామం, టి.ఎన్ పల్లె పంచాయతీ పరిధిలోని సర్వే నెం. 214-7 విస్తీర్ణం 5.00 ఎకరాల భూమిపై వస్తున్న ఫిర్యాదుల నేపథ్యంలో తహసీల్దార్ దేవేంద్ర నాయక్ వ్యక్తిగతంగా స్థల పరిశీలన నిర్వహించారు. పరిశీలనలో సదరు భూమి దేవుని మన్యం భూమి కాదని, ప్రభుత్వ భూమిని గతంలో నరసమ్మ అనే గుడి పూజారికి అసైన్మెంట్ రూపంలో మంజూరు చేసినట్లు ప్రాథమిక రికార్డుల ద్వారా గుర్తించారు. నరసమ్మకు వారసులు లేకపోవడంతో ఆమె మరణానంతరం సంబంధిత భూమి పూజారి రామకృష్ణ పేరుపై మంజూరు చేయబడినట్లు అధికారులు తెలిపారు. ప్రస్తుతం భూమికి సంబంధించిన రికార్డుల పరిశీలన అనంతరం ప్రభుత్వానికి తిరిగి స్వాధీనం చేసుకునే ప్రక్రియ చేపట్టినట్లు వెల్లడించారు.





ఈ మేరకు సంబంధిత వ్యక్తులకు రెసంప్షన్ నోటీసులు జారీ చేయడం జరిగిందని, వెబ్లాండ్ రికార్డుల్లో ప్రభుత్వ భూమిగా నమోదు చేసే చర్యలు కొనసాగుతున్నాయని అధికారులు తెలిపారు. ప్రస్తుతం రీ-సర్వే ప్రక్రియ కొనసాగుతోందని, ఆన్‌లైన్‌లో నమోదైన పేర్లు తొలగించి భూ స్థితిని "నరసింహస్వామి గుడి" పేరుతో నమోదు చేయబడుతుందని తెలియజేశారు. ఈ విషయంలో గ్రామస్తులు ఎవరూ అపోహలకు గురి కావద్దని అధికారులు సూచించారు. సదరు భూమిని ప్రభుత్వం స్వాధీనం చేసుకునే ప్రక్రియలో భాగంగా సంబంధిత నోటీసులు ఇప్పటికే జారీ చేయబడినట్లు తెలిపారు. తహసీల్దార్ స్వయంగా స్థలాన్ని తనిఖీ చేసి పూర్తి నివేదిక సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు.

# గుర్తుకొస్తున్నాయి....ఆనాటి జ్ఞాపకాలు

## ఉత్సాహంగా పూర్వపు విద్యార్థుల సమ్మేళనం

ఓబుళదేవరచెరువు (ఏప్రిల్11)సీమ వార్త:

మనందరి కలయికతో గుర్తుకొస్తున్నాయి ఆనాటి మధుర జ్ఞాపకాలు .. ఎంత తలచినా మళ్లీ మళ్లీ తిరిగిరాని ఆరోజులు ఇక రావు అంటూ గత స్మృతులను స్మరించుకున్న సంఘటన మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఆదివారం 1989-90 ఏడాదిలో పదవ తరగతి పూర్వపు విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం ఉత్సాహంగా జరిగింది. స్థానిక జెడ్పి పాఠశాలలో పదవ తరగతి చదివిన విద్యార్థులు గత స్మృతులను స్మరించుకుంటూ, విద్యార్థిని,విద్యార్థి దశలో ఆనాటి పాత జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ ఆనందంగా తమ అనుభూతులను పంచుకున్నారు. తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువుల గురించి చర్చించుకుని వారు చూపిన మార్గము ద్వారానే ఈనాడు అందరము సంతోషంగా ఉన్నామని కొనియాడారు. దాదాపు 80 మంది విద్యార్థులు హాజరై ఆనందంగా గడిపారు. ఒకరికొకరు యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. మీ పిల్లలు ఏం చేస్తున్నారు. ఎక్కడుంటున్నారు. ఇలా కుశల ప్రశ్నలు వేసుకొని ఇలా అందరం కలవడం ఎంతో సంతోషంగా ఉందంటూ ఉత్సాహంగా ఒకరికొకరు మాట్లాడుకున్నారు. అనంతరం ఒకరికొకరు పలకరించుకుంటూ విందు భోజనాలు చేశారు. ప్రతి ఏడాదికి ఒకసారి కుటుంబ సభ్యులతో అందరము ఇలాంటి ఆత్మీయ సమ్మేళనం నిర్వహించుకోవడం వల్ల నూతన ఆనందం కలుగుతుందని తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. ఇదే పాఠశాలలో విద్యను కొనసాగించి ఇక్కడే ఉద్యోగంలో చేరి అందరిని ప్రేమ అభిమానంతో పలకరిస్తూ విధులు నిర్వహిస్తున్న పీడి గోపీనాథ్,చౌరవతో శ్రీ విజ్ఞాన్ పాఠశాల కరస్పాండెంట్ మస్తాన్, బొడ్డు నాగరాజు సహాయ సహకారాలతో ఈ కార్యక్రమం నిర్వహించడం సంతోషదాయకమని పలువురు పూర్వ విద్యార్థులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పూర్వపు విద్యార్థులు బొడ్డు నాగరాజు,ఎద్దుల రవీంద్ర రెడ్డి,సుబ్రహ్మణ్యం గౌడ్, లక్ష్మన్న,ఆర్టిసి నాగేష్, బాలరాజు,రామకృష్ణ, రంగారెడ్డి,ఫిరోజ్, తదితరులు పాల్గొన్నారు.



# ప్రపంచంలో వెలకట్టలేనిది అమ్మ ప్రేమ ఒక్కటే.

- స్పందన హాస్పిటల్ అధినేత్రి డాక్టర్ సోనియా.

ధర్మవరం మే 10 సీమ వార్త ;

ప్రపంచంలో వెలకట్టలేనిది, కల్తీ లేనిది అమ్మ ప్రేమ ఒక్కటేనని స్పందన హాస్పిటల్ అధినేత్రి డాక్టర్ సోనియా తెలిపారు. ఈ సందర్భంగా వారు ధర్మవరం పట్టణ గ్రామీణ ప్రాంత ప్రజలకు మాతృ దినోత్సవ (మదర్స్ డే) సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ, అమ్మ లేకుంటే జననం, గమనం, సృష్టిలో జీవం లేదు అని తెలిపారు. అమ్మ అనే అక్షరాల వెనుక మనం ప్రాణం పోసుకోవడానికి తను అనుభవించిన మరణ వేదన ఉంటుందని, తను మరణానికి దగ్గరగా వెళ్లి మనకు జన్మనిస్తుందని, మన ఆకలి తీర్చడానికి తన శక్తిని ధారపోసి త్యాగం చేస్తుందని తెలిపారు. అమ్మ పడే కష్టం మనకు అప్పుడే అర్థము కాదని భవిష్యత్తులో మనకు ఒక ప్రాణం పుట్టినప్పుడు



లేదా ఆ ప్రాణం మనకు దూరమైనప్పుడు మాత్రమే అమ్మ విలువ ఏంటో తెలుస్తుందని తెలిపారు. అమ్మ ప్రేమకు ఎన్ని కోట్లు ఇచ్చినా తీర్చుకోని రుణము అని తెలిపారు. అందుకే అందరూ అమ్మకు ప్రేమను పంచండి అంతకుమించి ఆమెకు ఇంకేమీ అవసరం లేదు అని వారు స్పష్టం చేశారు. సృష్టిలో కనిపించే ప్రతి స్త్రీ కనిపించిన అమ్మతో సమానమని తెలిపారు. అమ్మ ప్రేమలో ఎటువంటి తేడా జీవితంలో ఉండదని తెలిపారు. అమ్మ బ్రతికున్నంత వరకు తను త్యాగాన్ని చూపుతూ ఉంటుందని తెలిపారు. బిడ్డల భవిష్యత్తు కోసం అమ్మ నిరంతరము శ్రమిస్తూ వారి విజయాల్లోనే తన ఆనందాన్ని వెతుక్కుంటుందని తెలిపారు. ప్రతి క్షణం కుటుంబం కోసం అంకిత భావంతో జీవించే ప్రతి తల్లికి హృదయపూర్వక మాతృ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తున్నానని తెలిపారు. అమ్మ అనేది కేవలం ఒక పదము కాదని అది ప్రేమ, త్యాగం, సహనం,వంశవృద్ధి, ఆప్యాయతల సమాహారము అని తెలిపారు.

## అదుపుతప్పి పొలాల్లోకి దూసుకెళ్లిన అద్దె బస్సు



నల్లమాడ:మే10 (సీమవార్త):

పుట్టపర్తి డిపోకు చెందిన ఏపీ 39,బి.ఎ.2666 నంబర్ గల అద్దె బస్సు ప్రయాణికులతో కదిరి నుండి కొత్తచెరువుకు వెళుతుండగా..స్థానిక మండల పరిధిలోని షాది మహల్ వద్దకు రాగానే ఆదివారం ఒక్కసారిగా బస్సులో సాంకేతిక లోపం తలెత్తింది.అయితే డ్రైవర్ బ్రేకులు వేయడానికి ప్రయత్నించినప్పటికీ అవి పని చేయకపోవడంతో బస్సు ఆదుపుతప్పి రోడ్డు ప్రక్కన ఉన్న పొలాల్లోకి దూసుకుపోయింది.అలాగే బస్సు పొలాల్లోకి వెళ్ళగానే లోపల ఉన్న ప్రయాణికులు భయాందోళనలకు గురయ్యారు. దీంతో బస్సులో ప్రయాణిస్తున్న ప్రయాణికులందరు బస్సు అద్దాలు ద్వారా క్షేమంగా బయటికి వచ్చారు. అంతేకాకుండా ప్రమాద సమయంలో బస్సులో సుమారుగా 22 మంది ప్రయాణికులు ఉన్నట్లు కండక్టర్ నాగేంద్ర నాయక్ తెలిపారు.అయితే గమనించిన డ్రైవర్ చాకచక్యంగా ఎవరికి ప్రమాదం జరగకుండా పొలాలలోకి వెళ్లి బస్సును ఆపడంతో ఈ ప్రమాదం తప్పిందని పలువురు స్థానికులు తెలిపారు.దీంతో బస్సు బ్రేక్ ఫెయిల్ కావడమే కారణమని బస్సు కండక్టర్, డ్రైవర్ తెలిపారు.

# అనాథ విద్యార్థులకు ప్రత్యేక ప్రతిభ పురస్కారాలు

- ప్రతిభ పురస్కారాలకు దరఖాస్తుల ఆహ్వానం
- కాకతీయ కమ్మ సేవా సంఘం ఆధ్వర్యంలో.

ధర్మవరం రూరల్ మే 10 సీమవార్త :

శ్రీ సత్యసాయి జిల్లా పరిధిలో 550 మార్కులకు పైగా సాధించిన కమ్మ సామాజిక వర్గ విద్యార్థులు ఈ పురస్కారాల కోసం దరఖాస్తు చేసుకోవచ్చని కాకతీయ కమ్మ సేవా సంఘం తెలిపారు. అదేవిధంగా తల్లిదండ్రులు లేని అనాథ విద్యార్థులకు మార్కులతో సంబంధం లేకుండా ప్రత్యేక ప్రతిభ పురస్కారాలు అందించనున్నట్లు సంఘం తెలిపారు. ఆదివారం ధర్మవరం పట్టణంలోనే కమ్మ సంఘం కార్యాలయంలో ఆ సంఘ కుల బాంధవులు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కాకతీయ కమ్మ సేవా సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశం ఎంతో విజయవంతంగా జరిగింది. సమావేశంలో సంఘ పెద్దలు, సభ్యులు పాల్గొని పలు ముఖ్యమైన నిర్ణయాలు తీసుకున్నారు. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, మహానటుడు నందమూరి తారక రామారావు జయంతిని పురస్కరించుకుని మే 28వ తేదీన ప్రత్యేక



కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించాలని నిర్ణయించారు. ఈ సందర్భంగా కమ్మ సమాజానికి చెందిన, ఇటీవల నిర్వహించిన పదవ తరగతి పరీక్షల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు "ప్రతిభ పురస్కారాలు" అందజేయనున్నట్లు సంఘం ప్రకటించింది. సమాజంలోని ప్రతిభను ప్రోత్సహించడం, విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడం సంఘం లక్ష్యమని సభ్యులు పేర్కొన్నారు. అర్హులైన విద్యార్థులు తమ దరఖాస్తులను మే 22వ తేదీలోపు సమర్పించాలని కోరారు. ఏవైనా సందేహాలు ఉంటే.. కార్యాలయ ఫోన్ నెంబర్ 9989390700 ఫోన్ చేసి తెలుసుకోవాలని వారు తెలిపారు.

## గోరంట్లలో ఏంటి ఈ అద్వానపు డ్రైనేజీ వ్యవస్థ.

..... పట్టించుకునే నాధుడే లేడు... మాజీ ఉపసర్పంచ్ రాజారెడ్డి.

గోరంట్ల మే 10 సీమ వార్త.





గోరంట్ల మేజర్ పంచాయతీ పరిధిలో గల మూడవ వార్డులో అస్తవ్యస్తంగా మారిందని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేత, మాజీ మై ఇద్దరు పంచాయతీ ఉప సర్పంచ్ రాజారెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలో ని 3 వ వార్డ్ లో డ్రైనేజీ వ్యవస్థ అధ్వానంగా మారిందని కోటి రెడ్డి ఇంటి ముందర మరియు అన్వర్ ఇంటి ముందర అలాగే వారపు సంత జరిగే అంగన్వాడీ టీచర్ గాండ్ల జ్యోతి ఇంటి ముందర డ్రైనేజీ నీరు బ్లాక్ అయిందని, అనునిత్యం వాహనదారులు పలు సందర్భాలలో ప్రమాదాలకు లోన్ అవుతున్నారని తెలిపారు. ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్న పంచాయితీ అధికారులు మరియు కూటమి ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో ప్రజలు నరకయాతన పడుతున్నారన్నారు. డ్రైనేజీలు వద్ద మురికి నీరు నిల్వ ఉండడంవల్ల ప్రజలు అనారోగ్యాలకు గురవుతున్నారని విష జ్వరాల బారిన పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

## కడప బీజేపీ జిల్లా అధ్యక్షుడిపై దాడి ఘటనపై డీజీపీ చర్యలు తీసుకోవాలి

--బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు ముప్పూరి దేవరాజ్

కళ్యాణదుర్గం, మే 10, సీమవార్త:



కడప జిల్లాలో బీజేపీ జిల్లా అధ్యక్షుడిపై అనుచితంగా ప్రవర్తించిన డీఎస్పీపై రాష్ట్ర డీజీపీ తక్షణ చర్యలు తీసుకోవాలని అనంతపురం జిల్లా బీజేపీ ఉపాధ్యక్షుడు ముప్పూరి దేవరాజ్ డిమాండ్ చేశారు. ఆదివారం కళ్యాణదుర్గంలో మీడియాతో మాట్లాడిన ఆయన, రాష్ట్రంలో డబుల్ ఇంజిన్ ప్రభుత్వ ఏర్పాటుకు అనంతరం అభివృద్ధి మరియు సంక్షేమ కార్యక్రమాలు వేగంగా అమలవుతూ ప్రజల్లో ప్రభుత్వంపై విశ్వాసం మరింత బలపడుతోందన్నారు. శ్రీ హనుమాన్ జయంతి సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న బైక్ ర్యాలీలు, శోభాయాత్రలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయని తెలిపారు. అ యితే కడప నగరంలోని అల్మాస్పేట సెంటర్‌లో హనుమాన్ జయంతి వేడుకల కోసం ఏర్పాటు చేసిన తోరణాలు, జెండాలను తొలగించే ప్రయత్నం చేయడంతో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయని పేర్కొన్నారు. ఈ క్రమంలో దాడులకు దిగిన అరాచక శక్తులను అడ్డుకునేందుకు ప్రయత్నించిన బీజేపీ మరియు ఎస్సీ మోర్చా నాయకులపై జరిగిన భౌతిక దాడులను ఆయన తీవ్రంగా ఖండించారు. పరిస్థితిని అదుపులోకి తీసుకువచ్చే సమయంలో పోలీసులు లాఠీచార్జ్ నిర్వహించగా, స్థానిక ప్రజలపై బలప్రయోగం చేయవద్దని సూచిస్తూ పరిస్థితిని సర్దిచెప్పేందుకు ప్రయత్నించిన కడప జిల్లా బీజేపీ అధ్యక్షుడిపై కూడా పోలీసు అధికారి చేయి చేసుకోవడం బాధాకరమని అన్నారు. జిల్లా స్థాయి పార్టీ అధ్యక్షుడిపై జరిగిన ఈ ఘటన ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని పేర్కొంటూ, సంబంధిత పోలీసు అధికారిపై శాఖాపరమైన క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని డీజీపీని కోరారు. అలాగే ప్రశాంతంగా కార్యక్రమాలు నిర్వహిస్తున్న వారిపై కాకుండా, ఉద్రిక్తతలకు కారణమైన వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసు శాఖను ఆయన విజ్ఞప్తి చేశారు.

## ఘనంగా శ్రీ గంగాభవాని అమ్మవారి కి జ్యోతులు, బోనాలు...



అమ్మవారికి భక్తులు బోనాలు, జ్యోతులు సమర్పించుట

గాండ్లపెంట మే 10 సీమ వార్త.,..

మండల కేంద్రంలోని శ్రీ గంగాభవాని ఆలయంలో మూడవరోజు వార్షిక ఉత్సవాల సందర్భంగా ఆదివారం తెల్లవారుజామున రెండు గంటల నుంచి అమ్మవారికి జ్యోతులు, బోనాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి మొదటగా ఉత్సవాల్లో భాగంగా గ్రామంలోని రెడ్డి వారి వీధి నుంచి అమ్మవారికి మొదటగా ఘనంగా బోనాలు సాంప్రదాయ బద్ధంగా నిర్వహించారు. అనంతరం మండలంలోని చుట్టుపక్కల గ్రామాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు బోనాలు , జ్యోతులతో ఆలయానికి చేరుకుని కొబ్బరికాయలు కొట్టి అమ్మవారికి మొక్కులు తీర్చుకున్నారు. సాయంత్రం ఆలయ ప్రాంగణంలో ఉట్ల తిరుణాల కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. ఇందులో భాగంగా నాయనవారి పల్లి గ్రామానికి చెందిన యువకులు 5116 రూపాయలు నగదు బహుమతిని అందుకున్నారు. ఉత్సవాల్లో భాగంగా మండల ఎస్సై సుమతి ఆధ్వర్యంలో గట్టిబందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది వెంకటరమణ, హెడ్ కానిస్టేబుల్ రామ్మోహన్, కానిస్టేబుల్ వెంకటరమణారెడ్డి, భాష మరియు ఆలయ కమిటీ సభ్యులు నటరాజ్ శెట్టి, దొనకొండ ఆనంద్, జక్కల నరసింహ గౌడ్, మల్లికార్జున, మహేష్, ఓబుల్ రెడ్డి, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.



నాయనవారిపల్లి యువకులు ఉట్టికొట్టుట.

సీమ వార్త తెలుగు దినపత్రిక

## నేడు ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు నియోజకవర్గ పర్యటన

మడకశిర మే 10 సీమ వార్త



శాసనసభ్యులు, టి.టి.డి బోర్డు సభ్యులు, జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఎం.ఎస్.రాజు మాజీ శాసనమండలి సభ్యులు, టి.డి.పి రాష్ట్ర ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామి సోమవారం నియోజకవర్గంలో పర్యటిస్తున్నట్లు కన్వీనర్లు నాగరాజు, ఈరన్న, తిప్పే స్వామి లక్ష్మీ నర్సప్ప, సింగల్ విండో అధ్యక్షులు దాసిరెడ్డి, కుమారస్వామి, గణేష్, నరేష్ కన్నా, మద్దన కుంటప్ప, తెలిపారు . ఇటీవల మన రాష్ట్రానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు , యువనాయకులు రాష్ట్ర మంత్రి నారా లోకేష్ బాబుల చొరవతో "రాయల్ ఎన్ ఫీల్డ్" పరిశ్రమను తెచ్చినందుకు కృతజ్ఞతగా సోమవారం ఉదయం 10.30 గంటలకు మడకశిర పట్టణంలోని వాల్మీకి సర్కిల్ నుండీ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వరకూ "రాయల్ ఎన్ ఫీల్డ్" బుల్లెట్ లతో ర్యాలీ నిర్వహించడం జరుగుతుంది. మధ్యాహ్నం 12.00 గంటకు మడకశిర పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు ఇటీవల నియోజకవర్గ వ్యాప్తంగా "అంగన్వాడి సహాయకులుగా" ఎంపిక కాబడిన అభ్యర్థులకు నియామక పత్రాలను అందజేసే కార్యక్రమంలో పాల్గొంటారు. ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని టిడిపి రాష్ట్ర రైతు అధికార ప్రతినిధి కేఎన్ పల్లి సురేష్ కుంచిటి ఒక్కలిగా బీసీ సాధికారిక రాష్ట్ర కన్వీనర్ వి ఎం పాండురంగప్ప కో కన్వీనర్ గుడ్డు గుడికి మారుతి ప్రసాద్, ప్రభుత్వ మార్కెట్ యార్డ్ డైరెక్టర్లు కెంచ్చు యాదవ్. ఎమ్మార్ శివరాములు తెలుగు యువత నాయకులు శివ, తదితరులు తెలిపారు.

## అళ్ళద రంగనాథస్వామి వేడుకలు పాల్గొన్న మాజీ మంత్రి రఘువీరారెడ్డి

అమరాపురం మే 10 సిమ వార్త



మండల సరిహద్దున ఉన్న దొడ్డబాణగెరె గ్రామ సమీపంలో ఉన్న మహిమాన్వితుడు పురాతన చరిత్ర కలిగిన అళ్ళద రంగనాథస్వామి దేవాలయంలో జరిగిన వార్షిక వేడుకల్లో కాంగ్రెస్ పార్టీ సిడబ్ల్యుసి సభ్యుడు మాజీ మంత్రి రఘువీరారెడ్డి ఆదివారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ అధ్యక్షులు గోపినాథ్ మరియు దేవాలయ అర్చకులు హరీష్ బట్టర్ మాజీ మంత్రి రఘువీరారెడ్డిని ఆలయ మర్యాదలతో మేళతాడాలతో పూర్ణకుంభ స్వాగతం పలికారు. అనంతరం హోమం, స్వామి వారికి శ్రీదేవి భూదేవి సమేత మరియు విశేష పూజ కార్యక్రమంలో మాజీమంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలోదేవతా కార్యక్రమాలను నిర్వహించడం దేవాలయ అభివృద్ధి చేయడం హర్షించదగ్గ విషయం అన్నారు . దైవభక్తిని ప్రతి ఒక్కరు అలవర్చుకొని సమాజంలో మంచి పౌరులుగా నవ సమాజ నిర్మాణానికి కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం దేవాలయ కమిటీ వారిచే మాజీ మంత్రి కి ఘనంగా సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్లు గురుమూర్తి, మందలపల్లి నాగరాజు, కెంకెర శ్రీనివాస్ రెడ్డి, నిద్ర గట్ట శ్రీనివాస్, గొల్లమారనపల్లి శివన్న, కెంకెర వడ్డే.హనుమంతరాయ,బసవరాజు, హేమావతి తిప్పేస్వామి,ఏటి శివకుమార్, నాచేపల్లి రాజశేఖర్, మాజీ డీలర్ ఓంకారేశ్వర, తదితరులు పాల్గొన్నారు.

## మహిళల భద్రతపై ర్యాలీ మరియు అవగాహన సదస్సు




అమరాపురం మే 10 సిమవార్త

మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్ నందు జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ఎస్పై వలీబాషా నేతృత్వంలో మహిళల భద్రతపై హెడ్ కానిస్టేబుల్ లు విజయ భాస్కర్, రవికుమార్ నాయక్ ల సమక్షంలో ఆదివారంమహిళల అవగాహన సదస్సు మరియు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళలు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా హెడ్ కానిస్టేబుల్ మాట్లాడుతూ మహిళల భద్రత కోసం ప్రభుత్వం శక్తి యాఫ్ ప్రవేశపెట్టి మహిళల లైంగిక వేధింపులు, మైనర్ బాలికలపై లైంగిక దాడులు, బాల్య వివాహాలు, గృహహింస, వరకట్న వేధింపులు, మహిళల అక్రమ రవాణా, సైబర్ నేరాల నియంత్రణ కోసం పోలీస్ శాఖ దృష్టి సారించినట్లు వారు పేర్కొన్నారు. మహిళల భద్రత కోసం ఎల్లవేళలా పోలీస్ శాఖ అండగా ఉంటుందని శక్తి యాప్ ను చేసుకోవాలని వారు కోరారు. అదేవిధంగా బస్టాండ్ వరకు మహిళలు, పోలీసులు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ స్టేషన్ రైటర్ శ్రీరంగప్ప, పోలీస్ కానిస్టేబుల్ శ్రీనాథ్, దాదాపీర్,కుసుమలత మరియు సిబ్బంది వెలుగు సీసీ దేవరాజు, నవీన్, మరియు మహిళలు పాల్గొన్నారు

## శుభ కార్యక్రమానికి హాజరైన టిడిపి నాయకులు

మడకశిర మే 10 సీమ వార్త



నియోజకవర్గం రొల్ల మాజీ జెడ్పిటిసి లక్ష్మమ్మ, మాజీ సర్పంచ్ పాండురంగప్ప కుమారుని వివాహ వేడుకల్లో టిడిపి నాయకులు పాల్గొన్నారు. ఆదివారం జరిగిన ఈ కార్యక్రమంలో మడకశిర మార్కెట్ యాడ్ చైర్మన్ బిఎస్ గురుమూర్తి, కన్వీనర్ ఈరన్న, సింగల్ విండో అధ్యక్షులు దాసిరెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి ఉగ్రేగౌడ, సీనియర్ టిడిపి నాయకుడు నారాయణప్ప, తదితరులు హాజరై వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా హాజరైన టిడిపి నాయకులను మాజీ సర్పంచ్ పాండురంగప్ప ఘనంగా సన్మానించారు.

## శుభ కార్యక్రమంలో టిడిపి నాయకులు

మడకశిర మే 10 సీమ వార్త



నియోజకవర్గం పరిధిలోని రొల్ల క్లస్టర్ ఇంచార్జ్ భరత్ ఇంటిలో జరిగిన ఓ శుభ కార్యక్రమానికి టిడిపి నాయకులు హాజరయ్యారు. భరత్ కుమార్ ని జన్మదినం సందర్భంగా రోల్లా సింగల్ విండో అధ్యక్షులు దాసిరెడ్డి, తెలుగు యువత నాయకుడు జిఎస్ యోగానంద్ హాజరై భరత్ కుమారుని జన్మదిన కార్యక్రమంలో పాల్గొని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మండల పరిధిలోని టిడిపి నాయకులు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ధర్మాంబ హాకీ క్రీడల 75 వసంతాల పై ఘనంగా వేడుకలకు ఏర్పాట్లు.

ఆంధ్రప్రదేశ్ హాకీ వైస్ ప్రెసిడెంట్ బి.సూర్య ప్రకాష్.



ధర్మవరం మే 10 సీమ వార్త :

ధర్మాంబా హాకీ అసోసియేషన్ ఏర్పాటై 75 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా జూన్ 12 నుంచి 15వ తేదీ వరకు ధర్మవరం లో జరుగు 16వ రాష్ట్రస్థాయి సీనియర్ పురుషుల హాకీ టోర్నమెంట్ గురించి ఈరోజు పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో అసోసియేషన్ సభ్యులందరూ కలసి టోర్నమెంట్ గురించి చర్చించడం జరిగినది. అలాగే ధర్మవరంలోని హాకీ సీనియర్ క్రీడాకారులందరినీ సన్మానించుటకు అసోసియేషన్ సభ్యులందరూ ఏకగ్రీవంగా తీర్మానం చేయడం జరిగినది. ఈ సమావేశంలో హాకీ ఆంధ్రప్రదేశ్ వైస్ ప్రెసిడెంట్ సూర్య ప్రకాష్, హాకీ సత్య సాయి జిల్లా వైస్ ప్రెసిడెంట్ గౌరీ ప్రసాద్,ఉడుముల రామచంద్ర, ట్రెజరర్ అంజన్న, జాయింట్ సెక్రటరీ అరవింద్ గౌడ్, జెన్నే చంద్రశేఖర్, మారుతీ కుమార్, ఫీజికల్ డైరెక్టర్ ఓబిలేసు, అమూనొద్దీన్, కిరణ్ పాల్గొన్నారు.

## పుట్టపర్తిలో సీఎం పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన మాజీమంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి

పుట్టపర్తి మే10 (సీమవార్త బ్యూరో) :-



పుట్టపర్తి మున్సిపాలిటీ పరిధిలోని బ్రాహ్మణపల్లిలో ఏరోనాటికల్ డిఫెన్స్ అకాడమీ పరిశ్రమ ఏర్పాటుకు శంకుస్థాపన కార్యక్రమానికి విచ్చేస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్, యువనేత రాష్ట్ర ఐటీ విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ బాబు పర్యటన సందర్భంగా స్థానికంగా చేస్తున్న ఏర్పాట్లను మాజీమంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి తోపాటు స్థానిక కూటమి పార్టీల ప్రజాప్రతినిధులు అధికారులతో కలిసి పరిశీలించారు. ఏర్పాట్లపై అధికారులు మాజీ మంత్రికి వెల్లడించారు. పర్యటన సందర్భంగా సభా వేదికతో పాటు వాహనాల పార్కింగ్ స్థలం, ప్రజల సభ ప్రాంగణం మహిళలకు ప్రత్యేక ఏర్పాట్లు మీడియాకు గ్యాలరీ తదితరు ఏర్పాట్లపై మాజీమంత్రి డాక్టర్ రఘునాథరెడ్డి అధికారులకు తగు సూచనలు ఇచ్చారు.

## దిగువతోట్లిపల్లి లో టిడిపి గ్రామ పార్టీ సమావేశం నిర్వహించిన తెలుగు తమ్ముళ్లు......



తనకల్లు, మే 10 సీమ వార్త న్యూస్...

దిగువతొట్లి పల్లి పంచాయతి గ్రామ పార్టీ సమావేశం నిర్వహించడం జరిగింది గ్రామ పార్టీ సమావేశంలో పంచాయతీలోని సమస్యలను గుర్తించి, గ్రామానికి కావలసిన సదుపాయాలను సమకూర్చాలని తీర్మానం చేయడం జరిగింది. పంచాయతీలోని సమస్యలను ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ దృష్టికి తీసుకెళ్లడం జరుగుతుంది . ఈ కార్యక్రమంలో తెలుగుయువత నాయకులు షేక్ మహబూబ్ భాష, టిడిపి సీనియర్ నాయకులు కందికట్ల వెంకటేశ్వర్లు , మబ్బు అనీల్ కుమార్ రెడ్డి, సుబ్బిరెడ్డి, తొట్లి రాజారెడ్డి, తొట్లి కులప్రకాశ్ రెడ్డి , రవి మరియు మహిళలు పాల్గొన్నారు

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక,

తాడిమర్రి మే 10 సీమ వార్త



మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆదివారం1993, 94, సంవత్సరంలో పదవతరగతి పూర్తి చేసి అనేక రంగాలలో స్థిరపడినపూర్వ విద్యార్థులు చదువులమ్మ చెట్టు నీడలో ఏకమై ఒకరికొకరు ఆప్యాయంగా పలకరించుకొని గత అనుభవాలను, జ్ఞాపకాలను స్మరించుకుంటూ ఆనందంలో మునిగి తేలారు. గతంలో వారికి చదువు చెప్పిన గురువులను పాఠశాలకు ఆహ్వానించి వారికి ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు మాట్లాడుతూఏ దేశమేగినా ఎందుకాలిడినా పొగడరానీ తల్లి భూమి భారతిని అన్న చందంగా మనం ఏ ప్రాంతంలో ఉన్నా ఏ హోదాలో ఉన్నా సొంత ఊరును, కన్న తల్లి తల్లిదండ్రులను, విద్యాబుద్ధులు నేర్పించిన గురువులను, పాఠశాలను మరువకూడదని అన్నారు. మనం సంపాదించిన వాటిలో ఎంతో కొంత మనకు భవిష్యత్తును ప్రసాదించిన పాఠశాలకు చేయూతను అందించాలని కోరారు. ఫోటో రైట్ అప్ టీడియం 3, పాఠశాలలో ఒక్కటైన పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సత్యనారాయణ స్వామి పూజా కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు



మడకశిర మే10 సీమ వార్త

నియోజకవరపరిధిలోని రూళ్ళ మండలం హూట్టే బెట్ట మాజీ సర్పంచ్ లక్ష్మణ ఇంటి లో ఏర్పాటుచేసిన శుభ కార్యక్రమంలో టిడిపి నాయకులు పాల్గొన్నారు. మాజీ సర్పంచ్ లక్ష్మణ కుటుంబ సభ్యులు తమ ఇంటిలో సత్యనారాయణ స్వామి పూజా కార్యక్రమాన్ని ఏర్పాటు చేయగా మడకశిర మార్కెట్ యాడ్ చైర్మన్ బిఎస్ గురుమూర్తి, కన్వీనర్ ఈరన్న, సింగల్ విండో అధ్యక్షులు దాసిరెడ్డి, ఏపీఐఐసీ డైరెక్టర్ రామకృష్ణ, క్లస్టర్ ఇన్చార్జిలు మంజునాథ్, భరత్ తదితరులు పాల్గొని ప్రత్యేక పూజా కార్యక్రమంలో హాజరయ్యారు.

## ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లపై కలెక్టర్తో చర్చించిన టిడిపి జిల్లా అధ్యక్షుడు ఎంఎస్ రాజు



మడకశిర మే 10 సీమ వార్త

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈనెల 15వ తేదీన పుట్టపర్తిలో పర్యటన సందర్భంగా జిల్లా కలెక్టర్ తో టిడిపి జిల్లా అధ్యక్షుడు టిటిడి బోర్డు మెంబర్ ఎమ్మెల్యే ఎంఎస్ రాజు ఆదివారం చర్చించారు.సత్యసాయి జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్ ని కలిసి ఈనెల 15న పుట్టపర్తి జిల్లాలో పర్యటించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు , నారా లోకేష్ పర్యటనల గురించి చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉమ్మడి అనంతపురం జిల్లా గ్రంథాలయ చైర్మన్ వడ్డే వెంకట్, సీనియర్ టిడిపి నాయకుడు సామకోటి ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

## 12 నుండి ఆంజనేయ స్వామి జయంతి ఉత్సవాలు

అమరాపురం మే 10 సిమవార్త



మండల పరిధిలోని శ్రీ క్షేత్రం తమ్మడేపల్లి ఆంజనేయ స్వామి దేవాలయము నందు ఈనెల 12 నుండి 13వ తేదీ వరకు ఆంజనేయ స్వామి జయంతి ఉత్సవాలను ఎలెరాంపురం పీఠాధిపతులు ట్రస్ట్ గౌరవాధ్యక్షులు డాక్టర్ హనుమంతనాథ స్వామీజీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసినట్లు ట్రస్ట్ అధ్యక్షులు డి చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శి పాత్రికేయులు ఎన్ వి హనుమంతరాయ, కజంచి దొడ్డయ్య, ఉపాధ్యక్షులు దొడ్డజ, దొడ్డన్న, మరియు ధర్మ దర్శకులు హెచ్ రామకృష్ణారెడ్డి, నాగిరెడ్డి, సమ్మె గోడల దొడ్డయ్య, గొంచి కార్ జిఎల్ ప్రకాష్ తదితరులు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆరతి ఉత్సవాలు, వెండి రథోత్సవం, డిపోత్సవం మరియు పూలరతోత్సవ వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహిస్తున్న వారు పేర్కొన్నారు. భక్తాదులు అత్యధిక సంఖ్యలో హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. విచ్చేసే భక్తులకు పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు వర్క్ తెలిపారు. అదేవిధంగా సాంస్కృతికకార్యక్రమంలో భాగంగా కురుక్షేత్ర అనే పౌరాణిక నాటక ప్రదర్శన కళాకారులచే ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమాన్నిహనుమ జయంతి ఉత్సవ సమితి, మరియు వినాయక యువక సంఘం తమ్మడేపల్లి గ్రామస్తులు దేవాలయ ట్రస్ట్ కమిటీ మరియు ఆడ అదళిత కమిటీ వారిచే ఏర్పాటు చేసినట్లు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పునీతులు కావాలని ట్రస్ట్ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి కోరారు.

## వెంకట రమణ నాయుడు చిత్రపటానికి నివాళులర్పించిన టిడిపి నాయకులు



టి సుండుపల్లె మే 10 సీమ వార్త

మండల పరిధిలోని చిన్న గొల్లపల్లి గ్రామపంచాయతీ అప్పయ్యగారి పల్లిలో ఆదివారం వెంకటరమణ నాయుడు సంవత్సరీక కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి తెలుగుదేశం దేశం పార్టీ సీనియర్ నాయకులు చప్పిడి మహేష్ నాయుడు, మండల అధ్యక్షులు చప్పిడి రమేష్ నాయుడు హాజరై వెంకట రమణ నాయుడు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వెంకటరమణ నాయుడు గ్రామాభివృద్ధికి చేసిన సేవలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో సుబ్బరామయ్య, వెంకటేశ్వర్లు నాయుడు, శంకర్, మధు పాల్గొన్నారు.

# బీడు భూమిలో వ్యవసాయ విప్లవం

**మోకా రైతు భోగారెడ్డికి 'తాలూకా స్థాయి ఉత్తమ రైతు' పురస్కారం**

**బళ్లారి, మే 10 సీమవార్త:**

"సంకల్పం ఉంటే, బీడు భూమిని కూడా బంగారంగా మార్చవచ్చు" అనే మాటను బళ్లారి తాలూకాలోని మోకా హోబ్లీ పరిధిలో ఉన్న కె. వీరాపూర్ గ్రామానికి చెందిన ప్రగతిశీల రైతు భోగారెడ్డి నిరూపించారు. వర్షాభావం కారణంగా వ్యవసాయం అసాధ్యమని భావించే ఈ ప్రాంతంలో, తన 3.5 ఎకరాల మెట్ట భూమిలో ఆయన సాధించిన వ్యవసాయ విజయాలు నేడు జిల్లా వ్యాప్తంగా అందరి దృష్టిని ఆకర్షించాయి. నిజాయితీతో కూడిన కఠోర శ్రమ మరియు శాస్త్రీయ దృక్పథంతో వ్యవసాయాన్ని చేపట్టిన భోగారెడ్డిని, వ్యవసాయ శాఖ వారు 'తాలూకా స్థాయి ఉత్తమ రైతు' పురస్కారంతో సత్కరించారు.

**మిశ్రమ పంటల సాగు విజయ సూత్రం:**
కేవలం ఒకే పంటకు పరిమితం కాకుండా, అటవీ తోటల పెంపకం, సాధారణ వ్యవసాయం మరియు ఉద్యానవన పంటలను మేళవించి ఆయన అందరినీ ఆశ్చర్యపరిచారు. ప్రస్తుతం ఆయన పొలంలో 650 మహోగని, 140 టేకు, 100 హెబ్బేవు (మలబార్ వేప) మరియు 18 చందనం చెట్లు ఉన్నాయి. ఉద్యానవన పంటలుగా 150 సపోటా, 50 నిమ్మ, 20 కొబ్బరి, 4 మామిడి మరియు 20 కరివేపాకు మొక్కలను ఆయన విజయవంతంగా సాగు చేస్తున్నారు. వీటితో పాటు, వార్షిక పంటలను మరియు పాడి పశువుల పెంపకాన్ని (డైరీ) కూడా ఆయన సమర్థవంతంగా నిర్వహిస్తున్నారు.




**ఆధునికత మరియు సంప్రదాయాల సమ్మేళనం:**
నీటి కొరతను అధిగమించడానికి, ఆయన తన పొలంలో రెండు వ్యవసాయ బావులను తవ్వించి, తగినంత నీటి పారుదల వ్యవస్థను ఏర్పాటు చేసుకున్నారు. విద్యుత్ ఆదా మరియు పర్యావరణ హిత వ్యవసాయం కోసం ఆయన సౌర శక్తితో నడిచే పంపుసెట్‌ను వినియోగించడం విశేషం. నేల ఆరోగ్యాన్ని కాపాడటానికి, పొలంలో రాలిన ఆకులను సేకరించి, వాటితో స్వయంగా సేంద్రియ ఎరువును (కంపోస్ట్) తయారుచేసుకుంటూ మొక్కలకు వినియోగిస్తున్నారు. ప్రాచీన వ్యవసాయ పద్ధతులను మరియు ప్రభుత్వ శాఖల నిపుణుల సలహాలను సరైన సమయంలో పాటించడమే ఆయన విజయ రహస్యం.

**రైతులకు ఒక ఆదర్శం:**
భోగారెడ్డి సాధించిన ఈ విజయ ప్రస్థానంలో ఆయన కుమారుడు రాజశేఖర్ రెడ్డి వెన్నెముకలా నిలిచారు. వ్యవసాయ శాఖ అమలు చేస్తున్న వివిధ పథకాలను సద్వినియోగం చేసుకొని అభివృద్ధి చేసిన ఆయన పొలం, ఇప్పుడు చుట్టుపక్కల గ్రామాల రైతులకు ఒక 'వ్యవసాయ పాఠశాల'లా మారింది. వ్యవసాయం అసాధ్యమని భావించి పట్టణాలకు వలస వెళ్లే యువతకు, భోగారెడ్డి సాధించిన ఈ విజయం ఒక గొప్ప స్ఫూర్తిగా నిలుస్తుంది.

## అర్హులైన చేనేత కార్మికులందరికీ 200 యూనిట్లు ఉచిత విద్యుత్ ఇవ్వాలి

**– ఏపీ చేనేత కార్మిక సంఘం నాయకులు**

**ధర్మవరం రూరల్ మే 10 సీమవార్త :**



శ్రీ సత్య సాయి జిల్లాలోని అర్హులైన చేనేత కార్మికులకు అందరికీ 200 యూనిట్లు విద్యుత్తును అందించాలని ఏపీ చేనేత కార్మిక సంఘం జిల్లా కన్వీనర్ రమణ జేవి ,ఎ.ఖాదర భాష పట్టణ అధ్యక్షులు ప్రభుత్వానికి డిమాండ్ చేయడం జరిగినది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మే నెల నుంచి 200 యూనిట్లు ఉచిత విద్యుత్ అందించిన కూటమి ప్రభుత్వానికి చేనేత కార్మికులందరి తరఫున కృతజ్ఞతలు తెలుపుతున్నాము. ముఖ్యంగా అనేక గ్రామాలలో, పట్టణాలలో 2 వందల యూనిట్లు ఉచిత విద్యుత్ అందని వారికి మరొక్కసారి అవకాశం ఇచ్చి అందరికీ ఉచిత విద్యుత్ వచ్చే విధంగా చర్యలు చేపట్టాలని, ముఖ్యంగా బాడుగ ఇండ్లలో ఉన్న చేనేత కార్మికులకు ఇంటి ఓనర్ల పేర్లతో అగ్రిమెంటు బాండ్లను ఇవ్వాలనే కండిషన్ సరైనది కాదని ,ప్రభుత్వం పెట్టిన కండిషన్ ప్రకారం బాడుగ ఇళ్ళ యజమానులు చాలామంది ఒప్పుకోరని అందుకు బాడుగ ఇంటి లో ఉన్న చేనేత కార్మికులకు ఉచిత విద్యుత్తు వర్తించడం లేదని, ప్రభుత్వం చేసే సహాయం ఎటువంటి కండిషన్లు లేకుండా అర్హులైన చేనేత కార్మికులకు ప్రతి ఇంటికి 200 యూనిట్లు ఉచిత విద్యుత్తును అందించాలని చేనేత కార్మికులకు కనీస ఊరట కలిగించాలని, ముడి సరుకు వార్పు, సప్పూరి, జరి ధరలు విపరీతంగా పెరిగిపోయి కార్మికులు నష్టాల ఊబిలో కూరుకు పోయారని కరెంటు బిల్లులు సైతం కట్టలేని పరిస్థితిలో ఉన్న సమయమని ,కావున ప్రతి చేనేత కార్మిక ఇంటికి ఉచిత విద్యుత్ అందించాలని పత్రికా ముఖంగా ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేయడం జరిగినది.

## గీతా సేవి సంస్కార్ సంక్షేమ ట్రస్ట్ చే ఉచిత మినరల్ వాటర్ పంపిణీ ప్రారంభం

**బళ్లారి నగరంలో రద్దీ ప్రాంతాల్లో ప్రజల దాహార్తి తీర్చేందుకు ట్రస్ట్ ఆధ్వర్యంలో చలివేంద్రాల ఏర్పాటు**

**బళ్లారి, మే10 సీమవార్త:**



నగరంలో పెరుగుతున్న ఎండ తీవ్రతతో ఇబ్బంది పడుతున్న సామాన్యులకు సహాయపడే ఉద్దేశంతో, 'గీతా సేవి సంస్కార్ మరియు సంక్షేమ ట్రస్ట్' ఈ రోజు నగరంలోని ముఖ్యమైన కూడళ్లలో ఉచిత స్వచ్ఛమైన తాగునీటి కేంద్రాలను (ూ×ూం) విజయవంతంగా ఏర్పాటు చేసింది. ట్రస్ట్ చేపట్టిన ఈ మొట్టమొదటి భారీ సామాజిక సేవా కార్యక్రమం ఈ రోజు అధికారికంగా ప్రారంభమైంది. దాహంతో అలసిపోయిన పాదచారులకు మరియు కార్మికులకు ఉపశమనం కలిగించేలా, పాత బస్టాండ్ ఎదురుగా మరియు గుగ్గర హట్టి వంటి జనసాంద్రత అధికంగా ఉండే ప్రాంతాల్లో ఈ వేసవి చలివేంద్రాలను ప్రధానంగా ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ట్రస్ట్ సభ్యులైన శ్రీ శ్రీనివాస దేవాలే మరియు శ్రీ జడెప్ప మాట్లాడుతూ, "సేవే పరమ ధర్మం అనే నినాదంతో మా ట్రస్ట్ ఈ కార్యక్రమాన్ని చేపట్టింది. ఈ వేసవి కాలం ముగిసే వరకు, అంటే మే 25వ తేదీ వరకు, స్వచ్ఛమైన నీటి పంపిణీ ప్రతిరోజూ నిరంతరాయంగా కొనసాగుతుంది. ప్రజలు ఈ సదుపాయాన్ని సద్వినియోగం చేసుకోవాలి," అని తెలిపారు. పాత బస్టాండ్ ఎదురుగా, గుగ్గిహట్టి మరియు నగరంలోని ఇతర ముఖ్యమైన కేంద్రాల వద్ద ఈ నీటి పంపిణీ జరుగుతుంది. ఈ కేంద్రాలు మే 25వ తేదీ వరకు పనిచేస్తాయి

## టిడిపి నాయకులకు కర్ణాటకలో ఘనంగా సన్మానం



**మడకశిర మే 10 సీమ వార్త**

తెలుగుదేశం పార్టీ నాయకులను కర్ణాటకలో ఘనంగా సన్మానించిన సంఘటన విలువలోనికి వచ్చింది. వివరాలకు వెళితే కుంచేటి వక్కలుగా బీసీ సాధికారిక రాష్ట్ర కన్వీనర్ వి ఎం పాండురంగప్ప, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర రైతు అధికార ప్రతినిధి కే ఎన్ పల్లి సురేష్, రొల్ల మండలం గుడ్డు గుడికి పంచాయితీ కో క్లస్టర్ మారుతి ప్రసాద్, అగ్రహారం తెలుగు యువత నాయకుడు మహేష్ కర్ణాటక ప్రాంతంలో పర్యటన సందర్భంగా సిగంతనూరులో పర్యటించారు. ఈ సందర్భంగా వారు ఎంతో ఆప్యాయతతో ప్రతి ఒక్కరిని సన్మానం చేసి ప్రత్యేక దర్శనం చేయించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కర్ణాటక ప్రాంత వాసులకు తమ ఎప్పుడు రుణపడి ఉంటామని ఈ సందర్భంగా వారు కలిపారు.

## గడ్డి తిని బతకాలా..? సత్యసాయి నీటి సరఫరా కార్మికులు ఆవేదన

**నల్లమాడ:మే10 (సీమవార్త):**



గత ఐదు నెలల నుండి ప్రభుత్వం జీతాలు ఇవ్వకుంటే తాము ఎలా బతకాలని,గడ్డి తిని కుటుంబమంతా బతకాలా అంటూ..మండల కేంద్రమైన నల్లమాడలోని శ్రీ సత్యసాయి నీటి సరఫరాలో పనిచేస్తున్న కార్మికులు పంపు హౌస్ వద్ద ఆదివారం 6వ రోజు కానగాకు తింటూ నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా కార్మికులు మాట్లాడుతూ.. సత్యసాయి తాగునీటి పథకాన్ని నమ్ముకొని ఏళ్ళు తరబడిగా పనిచేస్తున్నాం,కానీ ఐదు నెలలుగా జీతాలు అందకపోవడంతో మా కుటుంబాలు పస్తులు ఉంటున్నాయని,గడ్డి తిని బతికే పరిస్థితి ఉందని వాపోయారు.కావున పెండింగ్ లో ఉన్న జీతాలు వెంటనే చెల్లించి తమ సమస్యలను పరిష్కరించే విధంగా చూడాలని కార్మికులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ నిరసన కార్యక్రమంలో కార్మికులు నేసే వెంకటేష్ ,కే.సుధాకర్ ,బి.చెన్నకేశవులు బి. శ్రీనివాసులు ,కే.శంకర్,యన్. రామాంజనేయులు,టి. సాయినాథ్, పి.రాజశేఖర్ రెడ్డి, సి.రామచంద్రారెడ్డి,ఆర్. మురళీమోహన్, టి.కేశవ,బి. నరేష్, బి.భాస్కర్, జి. రామ్మోహన్,ఎస్ఎం.భాష, తదితరులు పాల్గొన్నారు.

## పేద ప్రజలకు కంటి వెలుగును ప్రసాదించడమే మా లక్ష్యం.

**– రోటరీ క్లబ్ అధ్యక్షులు నాగభూషణ.**





**ధర్మవరం మే 10 సీమ వార్త ;** పేద ప్రజలకు కంటి వెలుగును ప్రసాదించడమే మా లక్ష్యము అని రోటరీ క్లబ్ అధ్యక్షులు నాగభూషణ, కోశాధికారి నరేందర్ రెడ్డి, క్యాంపు చైర్మన్ హరినాథ్ తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రికి ఎదురుగా గల కోటా మున్సిపల్ హైస్కూల్ నందు ఉచిత కంటి ఆపరేషన్ల వైద్య శిబిరమును వారు నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ, ఈ ఉచిత వైద్య శిబిరం రోటరీ క్లబ్, శంకరా కంటి ఆసుపత్రి బెంగళూరు, జిల్లా అంధత్వ నివారణ సంస్థ వారి సహకారంతో నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ శిబిరానికి దాతలుగా కీర్తిశేషులు బోలగుండ్ల ధ్యామాసప్ప, కీర్తిశేషులు బోలగుండ్ల నారాయణమ్మల జ్ఞాపకార్థం కుమారుడు నాగరాజు కోడలు అంజనమ్మ వారి కుటుంబ సభ్యుల దాతృత్వంతో నిర్వహించడం జరిగిందని, అనంతరం వారికి కృతజ్ఞతలను తెలియజేస్తూ రోటరీ క్లబ్ తరఫున ప్రత్యేకంగా సన్మానించారు. ఈ శిబిరంలో 128మంది కంటి పరీక్షలకు పాల్గొనగా వీరందరికీ శంకర కంటి ఆసుపత్రి కంటి వైద్యురాలు షరియానా ద్వారా వైద్య చికిత్సలను అందించడం జరిగిందని, వీరిలో 94మంది కంటి ఆపరేషన్లకు ఎంపిక కావడం జరిగిందన్నారు. వీరందరికీ ఉచిత రవాణా, ఉచిత వసతి, ఉచిత ఆపరేషన్, ఉచితంగా కంటి అద్దాలను పంపిణీ చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సుదర్శన్ గుప్తా, మనోహర్ గుప్తా, కొండయ్య, బండారు వెంకటాచలం, రామకృష్ణ, రమేష్ బాబు, సత్రశాల ప్రసన్నకుమార్, జయసింహ, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ విగ్రహ ఏర్పాటుకు పనులు ప్రారంభం



**అమరాపురం మే 10 సిమవార్త**

మండల పరిధిలోని హలుకూరు గ్రామం బీసీ కాలనీ వద్ద నూతనంగా టిడిపి వ్యవస్థాపకుడు నందమూరి తారక రామారావు విగ్రహ ఏర్పాటుకు పనులను స్థానిక తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మాజీ డీలర్ శ్రీనివాస్, మడకశిర నియోజకవర్గ మాజీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు జయకుమార్, టిడిపి యువ నాయకుడు మహేంద్ర గ్రానైట్ నిర్వాహకుడు నాగభూషణ్, మండల తెలుగు యువత అధ్యక్షుడు హలుకూరు నాగరాజు, టిడిపి ఉపాధ్యక్షుడు జయరామప్ప, సంజయ్, చెరువు ఆయకట్టు సంఘం అధ్యక్షుడు శివరామప్ప తదితరుల సమక్షంలో పనులు ప్రారంభమైనాయి. ఎన్టీఆర్ విగ్రహ ఏర్పాటుకు స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు సహాయ సహకారాలతో కృషి చేస్తున్నట్లు వారు తెలిపారు. త్వరలో పనులు పూర్తి చేసి దివంగత మహా నాయకుడు ఎన్టీఆర్ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామని వారు పేర్కొన్నారు

## శుభ కార్యక్రమానికి హాజరైన జిల్లా వైకాపా ఉపాధ్యక్షుడు



**మడకశిర మే 10 సీమ వార్త**

నియోజకవర్గ పరిధిలోని అమరాపురం మండల కేంద్రంలో ఆదివారం జరిగిన ఓ శుభ కార్యక్రమానికి వైకాపా జిల్లా ఉపాధ్యక్షుడు డాక్టర్ శివప్రసాద్ హాజరయ్యారు. అమలాపురం మండల కేంద్రంలో జరిగిన వివాహ కార్యక్రమానికి మాజీ మంత్రి హెచ్ బి నర్సగౌడ్ తనయుడు డాక్టర్ శివప్రసాద్ హాజరై వధూవరులను ఆశీర్వదించారు.

## శుభ కార్యక్రమంలో పాల్గొన్న పంచాయత్ రాజ్ రాష్ట్ర కార్యదర్శి నాగభూషణ్ రెడ్డి



**మడకశిర మే 10 సీమ వార్త**

ముద్దల వారి ఆహ్వానం మేరకు భీమవరంలోని వెంకటేశ్వర కళ్యాణమండపం లో సెంట్రల్ జిఎస్టి సిఐ ముద్దల సంతోష్ సోదరుడు ముద్దల సజనీష్ వెడ్స్ సుధారాణి వివాహ రిసెప్షన్లో పాల్గొని వధూవరులను ఆశీర్వదించిన వైకాపా పంచాయతీరాజ్ రాష్ట్ర కార్యదర్శి నాగభూషణ్ రెడ్డి. ఈ సందర్భంగా శు భకార్యములో పాల్గొని వధూవరులను ఆశీర్వదించడం జరిగింది.

## 200 మందికి ఉచిత వైద్య ఆరోగ్య సేవలు



**అమరాపురం మే 10 సీమవార్త**

మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఆవరణమునందు ఆదివారం అమరాపురంవైద్య ఆరోగ్య మైత్రి కూటమి ఆధ్వర్యంలో ఉచిత వైద్య ఆరోగ్య శిబిరమును నిర్వహించారు. ఈ కార్యక్రమం నందు చిత్రదుర్గం స్త్రీ రోగ వైద్య నిపుణులు డాక్టర్ జ్యోతి విజయ్ కుమార్, పావగడ డాక్టర్ ఓంకార్ నాయక్ లు పాల్గొని దాదాపు 200 మంది రోగులకు ఉచితంగా వైద్య సేవలను అందజేశారు. విచ్చేసిన ప్రతి రోగులకు డాక్టర్ జ్యోతి విజయ్ కుమార్, డాక్టర్ ఓంకార్ నాయక్ లు ఆధ్వర్యంలో ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలోఅమరాపురం వైద్య ఆరోగ్య మైత్రి కూటమి సభ్యులు డాక్టర్ బసవరాజ్, రమేష్, దత్త మెడికల్ అజయ్ కుమార్, చిత్రదుర్గం విశ్వనాథ్ తదితరులు పాల్గొన్నారు. కూటమి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత ఆరోగ్య సేవలు ఈ ప్రాంత నిరుపేద ప్రజలకు ఎంతగానో ఉపయోగపడతాయని ప్రజలు పేర్కొన్నారు.

## జాతీయ స్థాయి బాస్కెట్ బాల్ పోటీల్లో పాల్గొనే ఏ.పి రాష్ట్ర జట్టు కోచింగ్ క్యాంప్ కు ధర్మవరం బాలికఎంపిక

ఉమ్మడి అనంతపురం జిల్లా బాస్కెట్బాల్ అసోసియేషన్ కార్యదర్శి శెట్టిపి జయచంద్రారెడ్డి

ధర్మవరం రూరల్ మే 10 సీమవార్త :



జాతీయ సాయి బాస్కెట్బాల్ పోటీల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జట్టు కోచింగ్ క్యాంపుకు ధర్మవరం పట్టణానికి చెందిన కిరణ్మయి ఎంపిక కావడం జరిగిందని ఉమ్మడి అనంతపురం జిల్లా బాస్కెట్బాల్ అసోసియేషన్ కార్యదర్శి శెట్టిపి జయచంద్రారెడ్డి తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ జాతీయ స్థాయిలో జరిగే మే 22 నుండి మే 28 వరకు పాండిచ్చేరి రాష్ట్రంలో జరిగే 76 వ నేషనల్ జూనియర్ బాస్కెట్బాల్ ఛాంపియన్షిప్ పోటీల్లో పాల్గొనే ఆంధ్రప్రదేశ్ బాలికల బాస్కెట్బాల్ జట్టు ఎంపికకు మే 10 నుండినుండి 20వ తేదీ వరకు చిత్తూరు నగరంలో జరిగే కోచింగ్ క్యాంపుకు ధర్మవరం పట్టణానికి చెందిన బాలికల విభాగంలో కిరణ్మయి ఎంపిక కావడం గర్వకారణమని వారు తెలిపారు. మే ఒకటో తేదీ నుండి మే 4 వరకు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలోని రామచంద్రపురం నందు జరిగిన అంతర్ జిల్లాల బాస్కెట్బాల్ ఛాంపియన్షిప్ పోటీల్లో కిరణ్మయి ప్రతిభా చూపి ఆంధ్రప్రదేశ్ పాపబుల్స్ జట్టుకు ఎంపిక పట్ల , శెట్టిపి జయచంద్రారెడ్డి తో పాటు ధర్మాంబా బాస్కెట్బాల్ అసోసియేషన్ అధ్యక్షులు మేడాపురం రామి రెడ్డి, కార్యదర్శి వాయల్పాడు హిదయ తుల్లా,హర్షం వ్యక్తం చేశారు.జాతీయ స్థాయిలో వీరు రాణించి ధర్మవరం పట్టణమునకు పేరు ప్రతిష్టలు తేవాలని వారు ఆకాంక్షించారు.

## మే 14న రాష్ట్ర విద్య ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ బత్తలపల్లి కి రాక

ధర్మవరం రూరల్ మే 10 బత్తలపల్లి సీమవార్త :



తెలుగుదేశం పార్టీ జాతీయ వర్కింగ్ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్య ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ మే నెల 14వ తేదీన బత్తలపల్లి ఆర్డిటి హాస్పిటల్ కు రానున్నారని తెలుగుదేశం పార్టీ ధర్మవరం నియోజకవర్గ ఇంచార్జ్ పరిటాల శ్రీరామ్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నారా లోకేష్ కు ఘన స్వాగతం పలికేందుకు ముందస్తు ఏర్పాట్లలో భాగంగా సోమవారం మధ్యాహ్నం 3 గంటలకు రానున్నారని తెలిపారు. కావున ధర్మవరం పట్టణ, రూరల్ తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలతో ఎర్రగుంట సర్కిల్లో గల తెలుగుదేశం పార్టీ కార్యవర్గ ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. కావున ఈ కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు, పట్టణ, రూరల్ అధ్యక్షులు, మండల కమిటీ సభ్యులు, క్లస్టర్ ఇన్చార్జులు, యూనిట్ ఇన్చార్జులు వాటి ఇన్చార్జులు వార్డ్ కమిటీ సభ్యులు బూత్ కన్వీనర్లు తెలుగు యువత తెలుగు మహిళ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ పార్టీ అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు సంఘాల నాయకులు కార్యకర్తలు, ప్రతి ఒక్కరు సోమవారం మధ్యాహ్నం మూడు గంటలకు ధర్మవరం ఎర్రగుంట సర్కిల్లో గల తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్దకు తరలి రావాలని వారు పిలుపునిచ్చారు.

## రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి విజయమే లక్ష్యంగా కృషి చేద్దాం

- మాజీ మంత్రి బాలినేని శ్రీనివాస్ రెడ్డి.



అనంతపురం మే 10 సీమ వార్త.





అనంతపురం నగరంలో ఉమ్మడి అనంతపురం జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల నియోజక వర్గాల పునర్విభవన ( డీ లిమిటేషన్ ) సమావేశంలో ప్రతి కార్యకర్త అధినేత శ్రీ పవన్ కళ్యాణ్ ఆదేశాల ప్రకారం నియోజకవర్గంలో గ్రామస్థాయిలో పంచాయతీ , వార్డ్ ఎన్నికల్లో పోటీ చెయ్యాలనే నాయకులు , కార్యకర్తలు సంసిద్ధంగా ఉండాలని పార్టీ కేంద్ర కార్యాలయం , మన అధినేత శ్రీ పవన్ కళ్యాణ్ సూచన విధంగా పార్టీ ఆవిర్భావం నుంచి పార్టీ బలోపేతం కోసం కృషి చేస్తున్న కార్యకర్తలకు కమిటీల్లో ప్రాధాన్యత కల్పిస్తామని అంతే కాకుండా సాధ్యం అయినంత తొందరగా బూత్ స్థాయి నుండి జిల్లా స్థాయి కమిటీల వరకూ ఏర్పాటు చేస్తామని కావున ప్రతి కార్యకర్త సంసిద్ధంగా ఉండాలని మాజీ మంత్రి వర్యులు బాలినేని శ్రీనివాస్ రెడ్డి , అహుడ చైర్మన్ ఉమ్మడి అనంతపురం జిల్లా అధ్యక్షులు ౧.జ వరుణ్,రాష్ట్ర రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి హిందూపురం పార్లమెంట్ నాయకులకు, కార్యకర్తలకు, వీరమహిళలకు దిశా నిర్దేశం చేశారు.ఈ స్థానిక సంస్థల ఎన్నికల పునర్విభవన సమావేశంలో హిందూపురం పార్లమెంట్ నాయకులు , కార్యకర్తలు , నియోజక వర్గాల ఇంచార్జులు పాల్గొన్నారు.

# వైసీపీ నేతలను టీడీపీ కార్యకర్తలుగా మార్చేస్తారా?

- సాక్షి' పత్రికపై టీడీపీ నేతల తీవ్ర ఆగ్రహం!
- ఎమ్మెల్యే కందికుంటపై విష ప్రచారమే లక్ష్యంగా సాక్షి రిపోర్టర్ కుట్రలు..
- చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరిక.

తనకల్లు మే 10 సీమవార్త న్యూస్..



కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ పై తెలుగుదేశం పార్టీపై సాక్షి దినపత్రికలో వచ్చిన తప్పుడు కథనాన్ని తెలుగు యువత మండల అధ్యక్షుడు కావడి ప్రవీణ్ కుమార్, తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా కావడి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ ??వైసీపీ నేతను

**టీడీపీ వ్యక్తిగా చిత్రీకరించడం:** ఒడిసి మండలంలో పోలీసు కేసు నమోదైన షాబాజ్ అనే వ్యక్తి పక్కా వైసీపీ కార్యకర్త. ఆయన వైసీపీ మాజీ ఎమ్మెల్యే అత్తార్ చాంద్ బాషా మేనల్లుడు. అలాంటి వ్యక్తిని టీడీపీ కార్యకర్తగా, ఎమ్మెల్యే అనుచరుడిగా చిత్రీకరించడం సాక్షి పత్రిక దిగజారుడుతనానికి నిదర్శనం.

**రిపోర్టర్ వికృత పోకడ:** ఒక "చోటా నాయకుడి" కనుసన్నల్లో పనిచేస్తున్న కదిరి సాక్షి రిపోర్టర్, ఎమ్మెల్యే కందికుంటపై విష ప్రచారం చేయడమే తన జీవిత ఆశయంగా పెట్టుకున్నాడని వారు మండిపడ్డారు. సొంత పార్టీ కార్యాలయానికే రానివ్వని రిపోర్టర్ రాసే వార్తలకు విలువ లేదని ఎద్దేవా చేశారు.

?చోటా నాయకుడి మాయాజాలం: జాతీయ నాయకుడినని చెప్పుకునే ఒక అల్ప స్థాయి నాయకుడు, అనంతపురం జిల్లా రిపోర్టర్లకు ఫోన్లు చేసి తప్పుడు సమాచారాన్ని చేరవేస్తూ, సాక్షి టీవీ/పత్రికలను అడ్డం పెట్టుకుని కుళ్ళు రాజకీయాలు చేస్తున్నారని ఆరోపించారు.

**ఫోటోల వెనుక అసలు నిజం:** ఎమ్మెల్యే ఒక ప్రజాప్రతినిధి అని, ఆయనతో ఎవరైనా ఫోటోలు దిగవచ్చని.. కేవలం ఫోటోలను సాకుగా చూపి సంబంధం లేని వ్యక్తులను అనుచరులుగా ముద్ర వేయడం విడ్డూరంగా ఉందని పేర్కొన్నారు.

**న్యాయపరమైన చర్యలు:** వాస్తవాలను తెలుసుకోకుండా, పైశాచిక ఆనందం కోసం అసత్యపు వార్తలు ప్రచురించిన సాక్షి పత్రికపై న్యాయవాదుల సలహాతో చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

?"జర్నలిజం విలువలను వదిలేసి, వైసీపీ ప్రయోజనాల కోసం అబద్ధాలు అల్లడం సాక్షికి వెన్నతో పెట్టిన విద్య. కదిరి నియోజకవర్గ ప్రజలు ఈ కుతంత్రాలను గమనించాలి. ఇప్పటికైనా వంకర బుద్ధి మార్చుకుని వాస్తవాలు రాయండి." అని కావడి ప్రవీణ్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు

# గుగ్గరహట్టి హౌసింగ్ బోర్డు కాలనీలో ప్రాథమిక సౌకర్యాలు కల్పించాలంటూ కాలనీ వాసుల విజ్ఞప్తి

బళ్లారి, మే10 సీమవార్త:



కర్ణాటక హౌసింగ్ బోర్డు నగరంలోని గుగ్గరహట్టి నివాస ప్రాంతానికి ప్రాథమిక సౌకర్యాలు కల్పించాలని కర్ణాటక రక్షణ దళం నిన్న మహానగర పాలికను కోరింది.

కర్ణాటక రక్షణ దళం రాష్ట్ర అధ్యక్షుడు హెచ్. సురేష్ నేతృత్వంలో ఈ విజ్ఞప్తిని సమర్పించింది. 2018లో కర్ణాటక హౌసింగ్ బోర్డు 111 ఎకరాల విస్తీర్ణంలో నిర్మించిన ఈ నివాస ప్రాంతంలో 40 కుటుంబాలు నివసిస్తున్నాయి. ఈ నివాస ప్రాంతంలో స్వచ్ఛమైన తాగునీటి సరఫరా వ్యవస్థ లేదు. ఇళ్లకు సరిపడా వీధి దీపాలు కూడా లేవు, మురుగునీటి పారుదల వ్యవస్థ కూడా సరిగా లేదు. ఈ నివాస ప్రాంతం మొత్తం బాగా పెరిగిపోయింది, విష సర్పాలు, ఎలుగుబంట్ల బెడద పెరిగింది. మాదకద్రవ్యాలకు బానిసలైన వారు, జూదగాళ్లు అనైతిక కార్యకలాపాలకు పాల్పడుతున్నారు, దీనివల్ల మహిళలు, పిల్లలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రవాణా వ్యవస్థ కూడా లేదు. ఇక్కడ ఐదు పెద్ద పార్కులు ఉన్నాయి, ఇవి బహిరంగ వినోదానికి అనుకూలంగా లేవు. వీటిని అభివృద్ధి చేయాలి. బీట్ పోలీసులను నియమించాలి. ఈ అభ్యర్థనకు స్పందించి, వీలైనంత త్వరగా ప్రాథమిక సౌకర్యాలు కల్పించేలా సంబంధిత శాఖలకు తగిన ఆదేశాలు ఇవ్వాలని విజ్ఞప్తి చేసినట్లు చెప్పారు.

ఈ సందర్భంలో బళ్లారి జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు వి.ఎస్.సాగర్, అప్పు తాలూకా అధ్యక్షుడు అశోక్ బడిగర్, మహమ్మద్ ముబారక్, సంపత్ కుమార్, కృష్ణ నాయక్, రవి, ఉమామహేశ్వర్, దొడ్డనగౌడ, షేకు, శరత్, శివ, అనిల్ వాల్మీకి, మరియు హౌసింగ్ బోర్డ్ కాలనీ నివాసితులు పాల్గొన్నారు.

# బుడగ జంగాల సమస్యలపై స్పందించిన ముఖ్యమంత్ర కి కృతజ్ఞతలు

- బుడగ జంగాల సమస్యల పరిష్కారం చంద్రబాబుతోనే సాధ్యం
- వైసీపీ ఐదేళ్ల పాలనలో బుడగ జంగాలను పట్టించుకున్నవారు శూన్యం
- త్వరలోనే సీఎం వద్దకు బుడగ జంగాల ప్రతినిధులు
- బుడగజంగాలకు ఎస్సీలకు వర్తించే పథకాలు అమలు చేయడం గొప్ప నిర్ణయం

శాసనసభ్యులు ఎం.ఎస్.రాజు

మడకశిర మే 10 సీమ వార్త



రాష్ట్రవ్యాప్తంగా బేడ, బుడగజంగాల సామాజికవర్గం ఏళ్లతరబడి ఎదుర్కొంటున్న సమస్యను పరిష్కరించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కి ఆ సామాజికవర్గం తరపున కృతజ్ఞతలు, అభినందనలు తెలియజేస్తున్నానని శాసనసభ్యులు, టీటీడీ పాలకమండలి సభ్యులు శ్రీసత్యసాయిజిల్లా తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు ఎం.ఎస్.రాజు అన్నారు. పట్టణంలో బేడ, బుడగజంగం హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కృతజ్ఞత సభకు ఎం.ఎస్.రాజు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. బేడ, బుడగజంగాల సమస్యల పరిష్కారం కోసం చేసిన కృషికి గాను ఎం.ఎస్.రాజు ని ఆ సామాజికవర్గ పెద్దలు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మీడియాను ఉద్దేశించి ఎం.ఎస్.రాజు మాట్లాడుతూ. బేడ, బుడగజంగాల దీర్ఘకాల సమస్యల్ని పరిష్కరించిన ఏకైక నాయకుడు నారా చంద్రబాబునాయుడు . వైఎస్ రాజశేఖరరెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పటి నుండి ఉన్న ఈ సమస్య ఎవరూ పట్టించుకోలేదు. 2014-19 మధ్య కాలంలో ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబునాయుడు దృష్టికి బేడ, బుడగజంగాల సమస్యలను తీసుకెళ్లిన వెంటనే జేసీ శర్మ ఏకసభ్య కమిషన్ ను చంద్రబాబు నియమించారు. ఆ జేసీ శర్మ కమిషన్ రాష్ట్రంలోని 13జిల్లాల్లో పర్యటించి, వారి జీవన స్థితిగతులను పరిశీలించి, వారి సమస్యలను అధ్యయనం చేసి ఆ రిపోర్టును కేంద్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ కు అందజేసింది. అప్పటి రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు సైతం జేసీ శర్మ కమిషన్ ఇచ్చిన నివేదికను ఆధారంగా చేసుకుని కేంద్రానికి రాష్ట్ర ప్రభుత్వం నుండి తీర్మానం పంపించింది. బేడ, బుడగ జంగాలను ఎస్సీ జాబితాలో చేర్చాలని కేంద్రాన్ని ఆ తీర్మానం ద్వారా కోరింది. తదనంతరం ముఖ్యమంత్రి స్థానంలో కూర్చున్న జగన్మోహన్ రెడ్డి ఐదేళ్ల తన పాలనలో బుడగ జంగాల సమస్యలను ఏమాత్రం పట్టించుకోలేదు. పులివెందుల నుండి ఇచ్చాపురం వరకు బుడగ జంగాల సమస్యలపై సైకిల్ యాత్ర చేసినా....కన్నెత్తి చూడలేదు. బేడ, బుడగజంగాల హక్కులకు జీఓ-144 గొడ్డలిపెట్టుగా మారింది. 2024లో ముఖ్యమంత్రిగా చంద్రబాబు వచ్చినప్పటి నుండి బుడగ జంగాల సమస్యలను ఎప్పటికప్పుడు సీఎం దృష్టికి తీసుకెళ్తూనే ఉన్నాం. ఇటీవల నిర్వహించిన జిల్లా కలెక్టర్ల 7వ సమావేశంలో సీఎం చంద్రబాబుగారు బుడగ జంగాల సమస్యల్ని పరిష్కరించడానికి చేసిన ప్రకటన ఒక అద్భుత ఘట్టం. ఉద్యోగాల విషయంలో తప్ప, ఎస్సీలకు వర్తింపజేసే పథకాలన్నీ బుడగ జంగాలకు వర్తింపజేయాలని అధికారులకు సీఎం ఆదేశాలు జారీ చేశారు. ఎస్సీ వర్గీకరణ చట్టం చేసే సమయంలో రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డోలా బాలవీరాంజనేయస్వామి, రాష్ట్ర హోంశాఖ మంత్రి వంగలపూడి , దళిత ఎమ్మెల్యేగా నేను బుడగజంగాలను ఎస్సీ జాబితాలో ఉపకులంగా చేర్చాలని సీఎం చంద్రబాబుని కోరాం. చంద్రబాబు ఆ మేరకు ఒప్పుకున్నారు. కేంద్ర ప్రభుత్వం నుండి బుడగ జంగాలకు ఎస్సీ హోదా వచ్చిన వెంటనే రాష్ట్రంలో దళితులకు అమలయ్యే రిజర్వేషన్ వారికి కూడా వర్తింపజేసేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవడానికి సిద్ధంగా ఉంది. బుడగ జంగాల సమస్యను కేంద్రంతో మాట్లాడి పరిష్కరించేందుకు కూడా చంద్రబాబు సిద్ధంగా ఉన్నారు. త్వరలోనే శుభవార్త వింటాం అనే నమ్మకం ఉంది. బుడగ జంగాలకు ఎస్సీ పథకాలు వర్తింపజేయాలనే ప్రకటన చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబుకి కృతజ్ఞతలు తెలియజేసేందుకు బుడగ జంగాల పోరాట సమితి పెద్దలు వారం రోజుల్లో వెళ్లేందుకు సిద్ధమవుతున్నారు. సీఎం కి బుడగ జంగాల సమస్యలను వివరిస్తారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న బుడగ జంగాల సామాజికవర్గం తరపున ముఖ్యమంత్రి చంద్రబాబుకి హృదయపూర్వక అభినందనలు, కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను అని ఎం.ఎస్.రాజు గారు అన్నారు. ఈ కార్యక్రమంలో బేడ బుడగజంగాల హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు యలమర్తి మధు, తదితరులు ఉన్నారు.

## జెడిఎస్ పార్టీ తాలూకా విభాగాలకు అధ్యక్షుల నియామకం

బళ్లారి, మే 10 సీమవార్త:




జిల్లా జెడిఎస్ పార్టీ కార్యాలయంలో, జిల్లా అధ్యక్షుడు మీనళ్లి తాయన్న నాయకత్వంలో, కొత్త తాలూకా అధ్యక్షులను ఎన్నుకోవడానికి నియామక పత్రాలను అందజేశారు.

కంప్లి అసెంబ్లీ నియోజకవర్గానికి తిరిగి ఎన్నికైన ఎల్కె మేఘరాజ, సందూరు అసెంబ్లీ నియోజకవర్గానికి కొత్త తాలూకా అధ్యక్షుడిగా శ్రీ హోసిగెరప్ప, సిరుగుప్ప తాలూకా అధ్యక్షుడిగా శివనారాయణ, జిల్లా ఉపాధ్యక్షుడిగా రామంజిని, మరియు కంప్లి అసెంబ్లీ నియోజకవర్గ యువజన విభాగం అధ్యక్షుడిగా భరత్ కుమార్ నియమితులయ్యారు. వీరందరికీ నియామక పత్రాలు పంపిణీ చేశారు.అలాగే రానున్న జిల్లా మరియు తాలూకా పంచాయతీ ఎన్నికల్లో జేడీఎస్ పార్టీ అభ్యర్థులు గెలుపుకు కృషి చేయాలని నూతన అధ్యక్షులకు ఈ సందర్భంలో అధ్యక్షుడు మీనళ్లి తాయన్న తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సోమప్ప కురేకుప్ప, ఎల్లన గౌడ, జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షుడు విజయ్ కుమార్ మదురై, ఉపాధ్యక్షులు రామంజిని, బాషా, మల్లికార్జున, మహిళా విభాగం అధ్యక్షురాలు శ్రీమతి పుష్ప.జె, శివగంగ, విజయ, షమీమ్ బాను, రామదేవి మరియు ఇతర పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# సత్య సాయి వాటర్ సప్లై
# కార్మికులకు పెండింగ్ జీతాలను వెంటనే చెల్లించాలి.

పుట్టపర్తి మే 10 సీమ వార్త.

ఉమ్మడి అనంతపురం, శ్రీ సత్యసాయి జిల్లాలోని 850 గ్రామాలకు మంచినీటి సరఫరా చేసే సత్యసాయి వాటర్ సప్లై స్కీంలో పనిచేస్తున్న కార్మికులకు బకాయి ఉన్న ఐదు నెలల జీతాలు వెంటనే చెల్లించాలని వివిధ ప్రజాసంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఆదివారం జిల్లా కేంద్రమైన పుట్టపర్తి లోని కార్మిక,కర్షక భవన్ లో సీఐటీయూ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పెండింగ్ వేతనాల కోసం సత్యసాయి వాటర్ సప్లై స్కీం కార్మికులు ఆరు రోజుల నుండి చేపట్టిన సమ్మెకు సంఘీభావంగా సిఐటియూ జిల్లా ప్రధాన కార్యదర్శి జి.ఎల్. నరసింహులు అధ్యక్షతన ప్రజాసంఘాల రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా హాజరైన వివిధ సంఘాల నాయకులు మాట్లాడుతూ ఉమ్మడి అనంతపురం, సత్యసాయి జిల్లాలలో 850 గ్రామాలకు మంచినీటి సరఫరా చేస్తున్న సత్యసాయి



నీటి సరఫరా పథకంలో పనిచేస్తున్న కార్మికులకి ఐదు నెలల జీతాలు చెల్లించకపోవడం అన్యాయమన్నారు. జీతాలు చెల్లించకపోతే కుటుంబాలను కార్మికులు ఎలా పోషించుకుంటారని ప్రభుత్వాన్నివారు ప్రశ్నించారు. సత్యసాయి వాటర్ సప్లై స్కీమ్ నిర్వహణ కోసం రాష్ట్ర ప్రభుత్వం సరిపడా నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు.బకాయి జీతాల కోసం సత్యసాయి వాటర్ సప్లై కార్మికులు చేస్తున్న సమ్మెకు వివిధ సంఘాల నాయకులు సంపూర్ణ మద్దతు ప్రకటించారు. వేసవిని దృష్టిలో ఉంచుకొని గ్రామాల్లో నీటి సరఫరా అందేలా చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం పై ఉందన్నారు. తక్షణమే ఉమ్మడి అనంతపురం, సత్యసాయి జిల్లాల కలెక్టర్లు స్పందించి కార్మికులకు రావాల్సిన ఐదు నెలల బకాయి జీతాలు చెల్లించాలని ప్రజాసంఘాల నాయకులు కోరారు. ఈ సమావేశంలో ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు హరి, బాల్ల అంజి, కౌలు రైతు సంఘం నాయకులు కదిరప్ప, సిఐటియు నాయకులు రామకృష్ణ, అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం జిల్లా కార్యదర్శి శ్రావణి, ఐఎఫ్టియు నాయకులు రంగనాథ్, నాగేంద్రప్రసాద్, ఓబులేసు సత్యసాయి వాటర్ వర్కర్స్ యూనియన్ నాయకులు చింతకాయల నరేష్,రవి బీడీ కార్మిక సంఘం నాయకులు బాబ్జాన్, డివైఎఫ్ఐ నాయకులు సిద్దు తదితరులు పాల్గొన్నారు.

# కొలగల్లులో అక్రమ ఇసుక మాఫియా: కాంగ్రెస్ నాయకుడిపై దాడి

**బళ్లారి, మే10 సీమవార్త:** తాలూకాలోని కొలగల్లు గ్రామంలో అక్రమ ఇసుక తవ్వకాలు పరాకాష్టకు చేరుకున్నాయి. వీటిని అరికట్టాలని ప్రశ్నించేందుకు ముందుకు వచ్చిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు కొలగల్లు హులియప్పపై జరిగిన దాడి ప్రజల్లో ఆందోళన రేకెత్తించింది. జిల్లా గనులు మరియు భూగర్భ వనరుల శాఖకు చెందిన నవీన్ కు, గ్రామంలో జరుగుతున్న అక్రమ ఇసుక రవాణాను మాజీ గ్రామ పంచాయతీ అధ్యక్షుడు మరియు సీనియర్ కాంగ్రెస్ నాయకుడు కొలగల్లు హులియప్ప చూపించారు. దీనిపై హులియప్ప స్పందిస్తూ, "ఇది తప్పు, దీనిని వెంటనే నిలిపివేయాలి" అని ప్రశ్నించడమే ఈ దాడికి దారితీసింది. ఈ దాడిలో గాయపడిన కొలగల్లు హులియప్ప ప్రస్తుతం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ ఘటనకు సంబంధించి స్థానిక గ్రామీణ పోలీస్ స్టేషన్‌లో ఒక కేసు నమోదు చేయబడింది. నరసింహ, గోపాల్, అనిల్, వీరేష్, హులుగ, బుద్ధప్ప, దొడ్డి మరియు అశోకతో సహా సుమారు పదిహేను మంది పై రూరల్ పోలీసులు కేసు నమోదు చేశారు.

అయితే, అక్రమ ఇసుక వ్యాపారంలో ప్రమేయం ఉన్నవారి అహంకారం ఏమాత్రం తగ్గలేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి. గ్రామంలో పగలు, రాత్రి తేడా లేకుండా జరుగుతున్న అక్రమ ఇసుక రవాణాపై అధికారులు ఎటువంటి కఠిన చర్యలు తీసుకోకపోవడం అనేక సందేహాలకు తావిస్తోంది. "ఏ అధికారి వచ్చినా సరే, ఏ ప్రజాప్రతినిధి వచ్చినా సరే, మేము మాత్రం దీనిని ఆపము" అని సవాలు విసిరే స్థాయికి ఇసుక మాఫియా పెరిగిపోవడం వెనుక పరిపాలనా వ్యవస్థ వైఫల్యమే కారణమా? అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకుని, గ్రామంలో భయానక వాతావరణాన్ని సృష్టిస్తున్న ఇసుక వ్యాపారులపై వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలి. లేనిపక్షంలో, అక్రమ ఇసుక వ్యాపారం మరింతగా పాతుకుపోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తమవుతోంది. అక్రమ ఇసుక మాఫియాకు ఎప్పుడు కళ్ళెం పడుతుంది? ప్రజల భద్రతను,





శాంతిభద్రతలను కాపాడే బాధ్యత కలిగిన జిల్లా యంత్రాంగం మరియు పోలీస్ శాఖ ఇప్పటికైనా మేల్కొనాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# 30 పడకల దవాఖానకు మోక్షమెన్నడో?

**హాలియాలో రూ.3.5 కోట్లతో నిర్మాణం పూర్తి**
**వైద్యసేవలు అందక పేదరోగులు ఇక్కట్లు**
**ప్రారంభోత్సవానికి సమయం ఇవ్వని స్థానిక ఎమ్మెల్యే**

**హాలియా :** నాగార్జున సాగర్ నియోజకవర్గంలోని ప్రభుత్వ దవాఖానల్లో వైద్య సేవల పరిస్థితి దయనీయంగా ఉంది. హాలియాలో పేరుకే 24 గంటల దవాఖాన ఉన్నది. ఇక్కడ ఒక్కరే డాక్టర్. ఆయన మొదటి షిఫ్ట్‌లో పనిచేస్తారు. రెండు, మూడు షిఫ్ట్‌లలో పనిచేసేందుకు వైద్యులు లేరు. సాయంత్రమైతే డాక్టర్ అందుబాటులో ఉండరు. అలాగే దవాఖానలో సగం పోస్టులు ఖాళీగా ఉన్నాయి. అయినప్పటికీ పట్టించుకునే వారే లేరు.

**పేద రోగులకు వైద్యం అందని ద్రాక్షే..**

హాలియాలో 30 పడకల దవాఖాన నిర్మాణం పూర్తి చేసిన కాంట్రాక్టర్ బిల్డింగ్ ప్రారంభోత్సవానికి సిద్ధం చేసి రెండు నెలలు దాటినా ప్రారంభించేందుకు స్థానిక ప్రజాప్రతినిధులకు సమయం దొరకడం లేదు.

**3.5 కోట్ల విడుదల చేసిన కేసీఆర్..**

హాలియా చుట్టుపక్క ప్రాంత ప్రజల వైద్య అవసరాలను దృష్టిలో పెట్టుకొని గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కేసీఆర్ హాలియాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని 30 పడకల దవాఖానగా అప్‌గ్రేడ్ చేశారు. ఇందుకు కావాల్సిన రూ.3.5 కోట్లు కూడా విడుదల చేశారు. అలాగే పోస్టుమార్టం



గదిని కూడా మంజూరు చేశారు. కాంట్రాక్టర్ దవాఖాన నిర్మాణం పూర్తి చేసి వైద్య ఆరోగ్యశాఖ అధికారులు స్వాధీనం చేసుకోవాల్సిందిగా కోరుతున్నా ఎమ్మెల్యే ప్రారంభించనిదే తాము చేసుకోలేమంటూ వెనకడుగు వేస్తున్నారు.

**పేరుకే 24గంటల దవాఖాన..**

ప్రస్తుతం హాలియాలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పేరుకే 24 గంటల దవాఖాన. కానీ వైద్య సేవలు మాత్రం పగటి పూటకే పరిమితం. దవాఖానలో ఒక్క స్టాఫ్ నర్సు పోస్టు, పార్మాసిస్టు పోస్టు , ఒక సూపర్‌వైజర్ పోస్టు ఖాళీగా ఉంది. మండలంలో మొత్తం 12 సబ్ సెంటర్లు ఉన్నాయి. ప్రతి సెంటర్‌కు ముగ్గురు ఏఎన్ఎంలతో కలిపి మొత్తం 36 మంది ఏఎన్ఎంలు ఉండాలి. కానీ కేవలం 13 మందే ఉన్నారు. 8 మంది హెల్త్ అసిస్టెంట్లకు గాను నలుగురే ఉన్నారు. 2014లో రాష్ట్రంలో అధికారంలోనికి వచ్చిన బీఆర్ఎస్ ప్రభుత్వం ఈ ప్రాంత ప్రజలు, గిరిజనులు, పర్యాటకుల వైద్య సేవలను దృష్టిలో పెట్టుకొని రూ.18 కోట్లతో కమలానెహ్రూ దవాఖానను ఆధునీకరించారు. మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ కుమార్ కృషితో డయాలసిస్ సెంటర్ మంజూరు చేశారు.

# జలం లేని భూపాలపల్లి జిల్లా ఆస్పత్రి

**జయశంకర్ భూపాలపల్లి :** సమైక్య పాలన సంకెళ్లు తెంచుకుని ఆవిర్భవించిన తెలంగాణ రాష్ట్రంలో నాటి సీఎంగా కేసీఆర్ వైద్యం, విద్య, నీటి వనరులపై ప్రత్యేక దృష్టి సారించారు. కేసీఆర్ సీఎంగా ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం భూపాలపల్లిలోని కేటీపీపీలో ఏర్పాటు చేసిన సభలో 100 పడకల ఆస్పత్రిని మంజూరు చేశారు. పక్కనే ఉన్న మహారాష్ట్ర ప్రజలకు సైతం సేవలందించేలా నిర్మాణం చేశారు. జిల్లా కేంద్రంలో దవాఖానతో పాటు టీ డయాగ్నొస్టిక్స్‌ను సైతం అందుబాటులోకి తీసుకురాగా ప్రైవేట్ హాస్పిటల్స్‌కు దీటుగా వైద్య సేవలందాయి.తెలంగాణ వార్తలు ప్రస్తుతం అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ రెండున్నరేళ్ల పాలనలో మళ్లీ సీన్ రివర్స్ అయింది. ఉన్నతాధికారుల పర్యవేక్షణ కొరవడింది. కనీసం ఆస్పత్రిలో తాగునీరు దొరకని పరిస్థితి దాపురించింది. మరుగుదొడ్ల కోసం మున్సిపాలిటీ వాటర్ ట్యాంకర్ల ద్వారా నిత్యం నీరు సరఫరా అవుతున్నదంటే పరిస్థితి ఎంత దయనీయంగా ఉందో అవగతమవుతుంది. వేసవి సమీపిస్తే తాగునీటి ఎద్దడి ప్రారంభమవుతుందని తెలిసినా అధికార యంత్రాంగం, ప్రభుత్వం ఎలాంటి యాక్షన్ ప్లాన్ రూపొందించలేదు. ఇంత పెద్ద ఆస్పత్రిలో నీళ్లు దొరకక రోగులు, అటెండెంట్లు తీవ్ర ఇబ్బందులు పడుతూ ప్రభుత్వ పనితీరును ఎండగడుతున్నారు.

**ముందుచూపు లేని సర్కారు**

భూపాలపల్లిలోని మంజూర్‌నగర్‌లో ఏర్పాటు చేసిన జిల్లా ప్రధాన వైద్యశాలలో కేసీఆర్ ముందు చూపుతో అన్ని రకాల



వైద్య సేవలు అందుబాటులోకి వచ్చాయి. నిత్యం సుమారు 700 వరకు ఓపీ నమోదవుతున్నది. నెలకు సుమారు 100 నుంచి 150 డెలివరీలు, ఇతర జనరల్ సర్జరీలు జరుగుతున్నాయి. ఇంత పెద్ద ఆస్పత్రిని నీటి సమస్య పట్టి పీడిస్తున్నది. దవాఖానకు వచ్చే ఔట్ పేషెంట్లు, అడ్మిట్ అయిన వారు, అటెండెంట్లు గొంతు తడుపుకోవడానికి నీళ్ల బాటిల్‌లు కొనుక్కోవాల్సిందే. హాస్పిటల్‌లో ఎక్కడ చూసినా వాటర్ బాటిల్‌లే దర్శనమిస్తాయి. గతంలో ఇక్కడ అన్నదానం చేసిన స్వచ్ఛంద సంస్థలు నీటి సమస్యతో నిలిపివేశాయి. ఇదిలా ఉండగా ఆస్పత్రిలో ఏ మరుగుదొడ్డి చూసినా నీళ్లు లేక కంపుకొడుతున్నాయి. మున్సిపల్ వాటర్ ట్యాంకర్లతో నీళ్లు తెప్పించి తాత్కాలికంగా శుభ్రం చేయించినా ఫలితం లేదు. మరుగుదొడ్లకు వెళ్లలేకపోతున్నట్లు రోగులు వాపోతున్నారు. పేషెంట్లు సైతం బహిర్భూమికి వాటర్ బాటిల్‌లు పట్టుకుని బయటకు వెళ్లాల్సిన పరిస్థితి వస్తుందంటే ప్రజా పాలన ఎలా ఉందో అవగతమవుతుంది. వేసవి వస్తే నీటికి ఇబ్బంది ఉంటుందని తెలిసీ అధికారులు, ప్రజాప్రతినిధులు అందుకు అనుగుణంగా ప్రణాళికలు రూపొందించడంలో విఫలమయ్యారని, హాస్పిటల్ ఆవరణలో అమృత్ 2.0 పథకం కింద నిర్మిస్తున్న ట్యాంకును ముందు చూపుతో త్వరితగతిన పూర్తి చేయిస్తే ఈ పరిస్థితి వచ్చేది కాదని పలువురు వైద్యులు చెబుతున్నారు.

## పెట్టుబడిదారుల ప్రయోజనాల కోసమే లేబర్ కోడ్స్ అమలు.

పుట్టపర్తి మే 10 సీమ వార్త.



కేంద్ర ప్రభుత్వం పెట్టుబడిదారుల ప్రయోజనాల కోసమే లేబర్ కోడ్స్ తీసుకు వచ్చిందని సిఐటియు నాయకులు విమర్శించారు. పరిశ్రమలలో, సంస్థలలో లేబర్ కోడ్స్ రూల్స్ నోటిఫై చేయడాన్ని వ్యతిరేకిస్తూ సిఐటియు ఆధ్వర్యంలో ఆదివారం జిల్లా కేంద్రం పుట్టపర్తిలో లేబర్ కోడ్స్ రూల్స్ కాపీలను దగ్ధం చేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సిఐటియూ జిల్లా ప్రధాన కార్యదర్శి జి.ఎల్. నరసింహులు మాట్లాడుతూ కార్మిక చట్టాలను సవరించి తీసుకొచ్చిన లేబర్ కోడ్స్ ను పరిశ్రమలలో, సంస్థలలో అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వం నోటిఫై చేయడం దారుణమన్నారు. కేంద్ర ప్రభుత్వం కార్మికుల ప్రయోజనాలను పట్టించుకోకుండా పెట్టుబడిదారుల ప్రయోజనాల కోసమే లేబర్ కోడ్స్ తీసుకొచ్చిందని విమర్శించారు. ఐదు రాష్ట్రాల ఎన్నికల అనంతరం కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం లేబర్ కోడ్స్ అమలుకు పూనుకుందన్నారు. మన రాష్ట్ర ప్రభుత్వం పని గంటలు పెంచడం, మహిళలను రాత్రిపూట కూడా పని చేయించుకునేలా చట్టాలు తీసుకురావడం లేబర్ కోడ్స్ లో భాగమే అన్నారు.కార్మికుల ప్రయోజనాలకు నష్టం కలిగించే నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేసే వరకు పోరాడుతామన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ సంఘాల నాయకులు రామకృష్ణ, హరి, బాబ్జాన్, శ్రావణి, చింతకాయల నరేష్, బాల్ల అంజి, సిద్దు, నాగేంద్ర ప్రసాద్, ఓబులేసు, కదిరప్ప తదితరులు పాల్గొన్నారు.

## మాదిగ విద్యార్థి అభినందనతో ఆత్మీయ సన్మానం.




గోరంట్ల మే 10 సీమ వార్త.

పదవ తరగతిలో 586 మార్కుల వరకు సాధించిన విద్యార్థిని,విద్యార్థులు వెన్న సౌపర్ణిక విక్రమ్ రావు,.వరుణ్ సందేష్,దివ్య వానవోలు శ్రీ పతి , వానవోలు చేతన్, మందలపల్లి ,భువన రాజ్ నందకుమార్ సుమతి,శివానంద,హరిని, నందకుమార్ లను అభినందిస్తూ ఎమ్మార్పీఎస్ ఎంఈఎఫ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించడం జరిగింది. కార్యక్రమంలో ఎం ఈ ఎఫ్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.కార్యక్రమం క్రొత్త విధానం నిర్వహించారు. భవిష్యత్తులో పిల్లల యొక్క విద్య, వృత్తి మార్గానికి మార్గదర్శకత్వం చేస్తూ, ఎదురయ్యే సమస్యలు పరిష్కారం అలాంటి విషయాలు పైన విస్తృతంగా చర్చించుకుంటూ కార్యక్రమం నిర్వహించడం అయినది. పెనుగొండ నియోజకవర్గ అధ్యక్షులు నాగరాజు, ఎం ఈ ఎఫ్ కార్యవర్గ సభ్యులు నాగేష్, గోరంట్ల ప్రధాన కార్యదర్శి ఓబులేసు చర్మల విశ్వనాథ్ ముఖ్య నిర్వహణ బాధ్యతలు తీసుకోగా, ఎం ఈ ఎఫ్, ఎమ్మార్పీఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొనారు.

## బండి భగీరథ్‌పై పోక్సో కేసు పెట్టలేదు..
## బాల్క సుమన్ కీలక వ్యాఖ్యలు

కేంద్ర మంత్రి బండి సంజయ్ కొడుకు భగీరథ్‌పై పోక్సోకేసు నమోదు చేయలేదని చెన్నూరు మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ తెలిపారు. బాధిత మైనర్ బాలిక కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కేసుపై సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ ఎందుకు స్పందించడం లేదని నిలదీశారు. మంచిర్యాల జిల్లా క్యాతనపల్లి మున్సిపల్ చైర్మన్ ఎన్నిక సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం పెట్టిన అక్రమ కేసుల విషయంలో రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్‌లో ఇవాళ బాల్క సుమన్ హాజరయ్యారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. కాంగ్రెస్ పాలనపై విమర్శలు గుప్పించారు. చెన్నూరు నియోజకవర్గంలో వద్దుకొనే పరిస్థితి లేదని బాల్క సుమన్ అన్నారు. మంత్రి వివేక్‌కు కలెక్టర్ గుమాస్తా లాగా పనిచేస్తున్నారని విమర్శించారు. మంత్రి వివేక్ రైతులను పట్టించుకోవడం లేదని ఆరోపించారు. అకాల వర్షాల కారణంగా ప్రమాదవశాత్తూ లక్సెట్టిపేటలో నలుగురు రైతులు చనిపోతే ఎందుకు పరామర్శించలేదని మండిపడ్డారు.

## గీత కార్మికులకు సబ్సిడీతో జీవన ఆధారం కల్పించాలి
## : మాజీ మంత్రి జీవన్ రెడ్డి

**సారంగపూర్ :** ప్రమాదకరమైన వృత్తిలో ఉన్న గీత కార్మికులకు ప్రభుత్వం సబ్సిడీ సౌకర్యాలు ఇచ్చి జీవన ఆధారం కల్పించాలని మాజీ మంత్రి జీవన్ రెడ్డి కోరారు. జగిత్యాల జిల్లా సారంగపూర్ మండలం లచ్చక్క పేట గ్రామంలో రేణుక ఎల్లమ్మ తల్లి ప్రాణ ప్రతిష్ట, పట్నాల మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. ఎల్లమ్మ తల్లి ఆశీర్వచనాలు ,దీవెనలు గీత కార్మికుల పైన ఉండాలని ప్రార్థించినట్లు తెలిపారు.అన్నింటి కన్నా ప్రమాదకరమైన వృత్తి గౌడ సోదరుల గీత వృత్తి అని,గీత కార్మికులకు ఈత వనానికి 50 శాతం సబ్సిడీ ప్రభుత్వం కల్పించాలని డిమాండ్ చేశారు. గ్రామాల్లో బెల్ట్ షాపులతో గౌడ సోదరుల వృత్తికి ప్రమాదం ఏర్పడిందని అన్నారు. ప్రభుత్వం బెల్ట్ షాపులను నిషేధిస్తామని ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్న విధంగా బెల్ట్ షాపులను ఎత్తివేయాలని కోరారు.

## దళిత యువకుని దారుణ హత్య.. గాడిదల గండి
## సమీపంలో కుళ్లిన మృతదేహం లభ్యం

**మంథని :** రామగిరి మండలం సింగిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన జూల వంశీ అనే దళిత యువకుడు దారుణ హత్యకు గురయ్యాడు. మంథని మండలం గాడిదల గండి సమీపంలో కుళ్ళిన స్థితిలో ఆయన మృతదేహం ఆదివారం ఉదయం లభ్యమైంది. ఏప్రిల్ 30న వంశీ కనబడకుండా పోవడంతో మూడు నాలుగు రోజుల తర్వాత అతని కుటుంబ సభ్యులు గోదావరిఖని టూ టౌన్ పోలీస్ స్టేషన్లో మిస్సింగ్ కేసు నమోదు చేశారు. మృతుడి కాల్ డేటా ఆధారంగా హైదరాబాద్ కు సంబంధించిన ఒక యువతి ని కలవడానికి వెళ్ళినట్లు గుర్తించిన పోలీసులు ఆ యువతిని అతని భర్తను తీసుకొచ్చి విచారణ చేయడంతో అసలు విషయం వెలుగులోకి వచ్చినట్లు సమాచారం.

**లవ్ ఎఫైరే హత్యకు కారణమా?**

సింగిరెడ్డిపల్లికి చెందిన వంశీ అదే గ్రామానికి చెందిన ఒక యువతి తో ప్రేమ వ్యవహారం నడిపాడు. తర్వాత క్రమంలో ఆమె వేరొకరిని ప్రేమ వివాహం చేసుకోవడంతో ఇద్దరి మధ్య బ్రేకప్ అయినట్లు తెలిసింది. కాగా ఇటీవల గ్రామ దేవతల కొలుపు సందర్భంగా తిరిగి గ్రామానికి వచ్చిన యువతితో మళ్లీ అతను చనువుగా వ్యవహరించడంతో ఇద్దరి మధ్య ఫోన్ సంభాషణలు మొదలయ్యాయి. ఇది తెలిసిన ఆ యువతి భర్త చాకచక్యంగా ఆ యువతి తోటే అతన్ని ఏప్రిల్ 30న హైదరాబాద్కు పిలిపించి హత్య చేసి అతని శవాన్ని మంథని సమీపంలోని గాడిదల గండిలో వేసినట్లు పోలీసుల ముందు ఒప్పుకోవడంతో వంశీ మృతదేహం కుళ్ళిన స్థితిలో లభ్యమైనట్లు సమాచారం. హత్య జరిగి సుమారు పది